జోసా కర్రె, జోసబ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డెన్నిస్ అబ్రహం, నేచర్ స్ప్రింగ్ ఎకో ట్యాప్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ బి.జయరాజ్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు శాఖల సహకారంతో జోసబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, నేచర్స్ స్ప్రింగ్ ఎకో ట్యాప్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తుంది.

పొదుపు సంఘాలకు నిర్వహణ బాధ్యత

ఈ ప్రాజెక్టులో ఎక్కడెక్కడ వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేయాలో జీహెచ్‌ఎంసీ గుర్తిస్తుంది. ఆయా కేంద్రాలకు నీటిని సరఫరా చేసే బాధ్యత వాటర్‌వర్క్సది. నిర్వహణ, మార్కెటింగ్ వంటి అంశాలను నేచర్ స్ప్రింగ్ ఎకో ట్యాప్ చేపడుతుంది. ప్రతి వాటర్ ఏటీఎం కేంద్రం వద్ద ఒక ఆపరేటర్‌ను నియమిస్తారు. వాటి నిర్వహణ బాధ్యతలను పొదుపు సంఘాల మహిళలకు అప్పగిస్తారు. ఈ ఏటీఎంలో రూపాయికి ఒక గ్లాస్ వాటర్ వస్తుంది. రూ.2కు లీటరు, రూ.5కి 10 లీటర్లు, రూ.10కి 20 లీటర్ల (రూ.5, 10 కార్డు ద్వారా) చొప్పున అందిస్తారు.

ఆర్వోకు ఇక చెల్లుచీటీ: మేయర్

పూర్వం చేద బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా ఉండేవారని, ఆ నీటిలో మినరల్స్ ఉండడం వల్లనే ఇది సాధ్యపడిందని మేయర్ రామ్మోహన్ తెలిపారు. ఇప్పుడు ఆర్వో ప్లాంట్లలో రసాయనాల ద్వారా నీటిని శుద్ధి చేస్తూ పైకి మాత్రం మినరల్ వాటర్ అనిచెప్పినా అవి లేవన్నారు. దీంతో రోగ నిరోధక శక్తి తగ్గుతోందని, ఈ విషయాన్ని ఆర్వో ప్లాంట్లకు ఆజ్యం పోసిన యూరప్ దేశాలే గుర్తించి ఆర్వో విధానానికి స్వస్తి చెప్పాయన్నారు. తాగే నీటిలో మినరల్స్ తప్పనిసరి అంటూ సెంట్రల్ వాటర్ బోర్డు కమిటీ నిబంధనలు ఉన్నాయని, ఆ దిశగా హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు వాటర్ ఏటీఎంలకు రూపకల్పన చేశామన్నారు.

ఆధునిక టెక్నాలజీతో నేచురల్ మినరల్స్

శుద్ధి చేసి నేచరల్ మినరల్స్‌తో మంచినీటిని అందించే టెక్నాలజీని స్వీడన్‌కు చెందిన జోసబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించేందుకు ముందుకు వచ్చింది. కేరళ వాటర్ బోర్డు సహకారంతో ఆ రాష్ట్రంలో ఇప్పటికే ఆ సంస్థ మంచి నీటిని సరఫరా చేస్తోంది. అక్కడ వాటర్‌బోర్డు నిర్దేశించిన ప్రాంతాల్లోనే నీటిని శుద్ధి చేసి అందిస్తోంది. దేశంలో తొలిసారి హైదరాబాద్‌లో వాటర్ ఏటీఎంల ఏర్పాటు ప్రతిపాదన చేయగా.. టెక్నాలజీని జోసబ్ సంస్థ అందించనుంది. వాటర్ ఏటీఎం వద్దే శుద్ధి యంత్రాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా 99 శాతం మినరల్ వాటర్‌ను అందించాలన్నదే లక్ష్యం.

గ్రేటర్‌లో అదే నిర్లక్ష్యం



ఫీల్‌ఖానాలో బురదమయంగా మారిన రోడ్డు



దీప్తిశ్రీనగర్.. అపార్ట్‌మెంట్ సెల్లార్ మునగడంతో వ్యక్తి పాట్లు



నాగోల్-ఉప్పల్ రహదారిపై వర్షం నీరుతో వాహనదారుల ఇక్కట్లు

సాక్షి, సిటీబ్యూరో: సరిగ్గా గతేడాది ఇదే సమయంలో కురిన భారీ వర్షానికి నగరం విలవిల్లాడింది. బండారి లే అవుట్ జలమయమైంది. ఆ సందర్భంగా నాలాల ఆక్రమణలను కూల్చివేసి, చెరువులు, కుంటల్లో చేపట్టిన నిర్మాణాలను తొలిగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కమిటీని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. మరోవైపు 16 ఏళ్లు దాటినా కిర్లోస్కర్ కమిటీ నివేదిక కార్యాచరణకు నోచలేదు. ఏడాది గడిచింది.. శుక్రవారం మరోసారి భారీ వర్షం కురిసింది. వందలాది కాలనీలు నీటమునిగాయి. బండారీ లే అవుట్‌లో సీన్ రిపీట్ అయింది.

కిర్లోస్కర్ నివేదిక బుట్టదాఖలేనా!

2000 సంవత్సరంలో వరదలకు ప్రభుత్వం కిర్లోస్కర్ కమిటీని నియమించింది. ఈ కమిటీ నగరంలో సమగ్రమైన అధ్యయనం చేసింది. వరద నివారణ చర్యలపై ప్రభుత్వానికి 2001లో నివేదిక సమర్పించింది. ఇది పాత ఎంసీహెచ్ పరిధికి సంబంధించిన నివేదికే అయినా ఆచరణకు మాత్రం నోచలేదు. ఈ నివేదిక మేరకు నాలాల విస్తరణకు రూ. 264 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. గ్రేటర్ అవతరించిన అనంతరం వాయెంట్స్ కమిటీ నివేదిక మేరకు 2008లో నాలాల విస్తరణ అంచనా వ్యయం రూ.6 వేల కోట్లకు పెరిగింది. ప్రస్తుతమిది రూ.10 వేల కోట్లు దాటింది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాలాలను ఆధునీకరిస్తామన్నా, పనులు కాలేదు. గత సంవత్సరం ముంపు అనుభవంతో పనులకు సిద్ధమైనా రాజకీయ కారణాలతో వెనకడుగు వేశారు.

వందల కోట్లు ఖర్చవుతున్నా..

నగరంలో వర్షపునీరు వెళ్లే మార్గాల్లేక నీరు చాలా సేపు రోడ్లపై నిలుస్తుండటంతో త్వరితంగా దెబ్బతింటున్నాయి. పైప్‌లైన్ పనులు, కేబుల్ పనులు వంటివి చేసినప్పుడు వెంటనే పూడ్చడం లేదు. ఏటా రూ.500 కోట్ల వరకు రోడ్ల కోసం ఖర్చు చేస్తున్నా ప్రజల ఇబ్బందులు తగ్గడం లేదు. నగరంలో నాలాల ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరైనా ఏనిమిదేళ్లుగా పనులు సాగడం లేదు.

ఎక్కడి గొంగళి అక్కడే..

- ఓమోస్తరు వర్షం కురిసినా.. రోడ్డు మొత్తం చెరువుగా మారే నీటినిల్వ ప్రాంతాలు సిటీలో 488 ఉన్నాయి. వీటిలో 260 ప్రాంతాల్లో మాత్రమే చర్యలు చేపట్టారు.
- ప్రధాన రోడ్లపై వందకు పైగా ప్రాంతాల్లో ఈ సమస్య పరిష్కారానికి దాదాపు రూ.70 కోట్లు ఖర్చుకానుందని ట్రాఫిక్ విభాగం అంచనా వేసినా పనులు చేపట్టలేదు.
- పరిష్కార చర్యలు పూర్తికాని ప్రాంతాల్లో దీప్తి శ్రీనగర్, సికింద్రాబాద్ మల్లన్నగుడి, సెయింట్ మేరి రోడ్, చిత్రదర్గ దగ్గర, ఆర్పీ రోడ్, బైబిల్‌హౌస్ రైల్వే బ్రిడ్జి, ఖైరతాబాద్ సర్కిల్ బిగ్‌బజార్ ఎదుట, జూబ్లీహిల్స్ ఆగ్రా స్వీట్స్, యూసుఫ్‌గూడ సర్కిల్ కార్మికనగర్ చిల్లా, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36, ఇందిరాపార్కు చౌరసా, స్టేట్‌సెంట్రల్ లైబ్రరీ, అఫ్జల్‌గంజ్, తార్నాక బస్టాప్, లాలాపేట్ బస్టాప్, పంజగుట్ట, మలక్‌పేట వంటి ప్రాంతాలెన్నో ఉన్నాయి.
- నాలాల్లో పూడికతీత పేరిట ఏటా రూ.25 నుంచి రూ.30 కోట్లు ఖర్చు చేస్తున్నా పనులు మాత్రం నిల్. ఒక్క సెంట్రల్ జోన్‌లోనే గత సంవత్సరం పూడికతీతకు రూ.1.8 కోట్ల అవినీతిని గుర్తించారు. 27 మంది కాంట్రాక్టర్లు, 20 మంది ఇంజినీర్లను కారకులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు.

ఎందుకీ నిర్లక్ష్యం..

గత ఆగస్టు, సెప్టెంబర్‌లో భారీ వర్షాలప్పుడు మంత్రి కేటీఆర్.. ఇప్పటికిప్పుడు వీటిని పరిష్కరించలేమని, వచ్చే ఏడాది ఈ కష్టాలు రాకుండా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఆక్రమణలు ఎవరివైనా ఉపేక్షించరాాదన్నారు. కానీ ప్రభుత్వ పెద్దల మాటలు నీటి మాటలయ్యాయి. మొత్తం 390 కి.మీ.ల మేర నాలాల విస్తరణ చేపట్టవలసి ఉంది. దీంతో సుమారు 28000 ఆస్తులను తొలగించాలని అంచనా. తొలి దశలో పెద్ద ఎత్తున సమస్యలు ఉన్న 16 కిలోమీటర్ల మేర నాలాల విస్తరణ చేపట్టాలని భావించారు. సుమారు 1002 ఆస్తులను తొలగించాలని అంచనా వేశారు. ఈ పనుల కోసం రూ.230 కోట్లు కూడా మంజూరు చేశారు. తీరా పనులు మొదలుపెట్టకుండానే ఏడాది గడిచిపోయింది. మరోసారి భారీ వర్షంతో నగరం చిగురుటాకులా వణికింది.

మరో రెండు రోజులు భారీ వర్షాలు

మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. శిథిల భవనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. కూలే ప్రమాదం ఉన్న భవనాల్లో ఉన్నవారిని వెంటనే ఖాళీ చేయించాలని ఆదేశించారు.



మదీనాగూడ ప్రధాన రహదారి పక్కన ముంపునకు గురైన ప్రాంతం



నాగోల్ బ్రిడ్జి నుండి ఉప్పల్ వెళ్లే రహదారిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు పక్కన అమ్మకానికి పెట్టిన వినాయక విగ్రహాలు వరదనీటిలో మునిగిన దృశ్యం



రాంనగర్‌లోని ఓ కాలనీలో నిలిచిన వర్షపునీరు

బాబోయ్..వాన

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నగరం తడిసిముద్దయింది.. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.. వాహనాలు ఎక్కడికక్కడే స్తంభించిపోతున్నాయి.. సెల్లార్లలోనీరు చేరి పలు కాలనీల వాసులు సతమతమవుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు నీటిని తరలించే ఏర్పాట్లు చేశారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, మంత్రులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. మరో రెండురోజులు భారీ వర్షాలున్నాయని అధికారులు ప్రకటించడంతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. – సాక్షి,సిటీబ్యూరో



దీప్తిశ్రీనగర్ నుండి పీజేఆర్ ఎన్‌క్లేవ్ వెళ్లే రోడ్డులో వరద నీరు



ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో..



దీప్తిశ్రీనగర్‌లోని సీబీఆర్ ఏస్టేట్ ముందు..



నాంపల్లి బీజేపీ కార్యాలయం వద్ద..



పాతబస్తీలో...



నాగోల్ బ్రిడ్జి నుండి ఉప్పల్ వెళ్లే రహదారిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన రోడ్డు, ట్రాఫిక్‌జామ్



చార్మినార్ వద్ద



పంజగుట్టలో..



మాణిక్యనగర్‌లో..



రాంనగర్‌లోని కాలనీలో నిలిచిన వర్షపునీరు



బేగంపేట్‌లో...



ప్యాట్నీ కాంపౌండ్‌లో ఓ భవనంలో చేరిన వర్షపునీరు

రంగంలో అత్యవసర బృందాలు

సాక్షి, సిటీబ్యూరో:

హైదరాబాద్ మహానగరంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించడంలో జీహెచ్‌ఎంసీ సఫలీకృతమైంది. గత రాత్రి 8గంటల నుండి రెండు గంటల మధ్య 12.80 సెంటిమీటర్ల భారీ వర్షం వెస్ట్ జోన్‌లో, దాదాపు 9 సెంటిమీటర్ల వర్షపాతం సెంట్రల్‌జోన్, ఈస్ట్ జోన్‌లలో, దాదాపు 6 సెంటిమీటర్ల నుండి 8 సెంటిమీటర్ల వర్షపాతం సౌత్‌జోన్ పరిధిలో కురవడంతో హైదరాబాద్‌లోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, నాలాలు పొంగి రోడ్లపై నీటితో నిలిచాయి. దీంతో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ మన్సూన్ బృందాలు రంగంలోకి దిగి నీటి నిల్వలను తొలగించడం, వర్షపునీరు సాఫీగా పోయేవిధంగా చేయడంతో నగరవాసులు ఇబ్బందులకు గురికాకుండా చేయడంలో విజయవంతమయ్యాయి.

జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి శుక్రవారం రాత్రి వర్షం ప్రారంభం అయినప్పటి నుండి శనివారం తెల్లవారుజాము నాలుగు గంటల వరకు తనిఖీలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు పలు చోట్ల కానరాలేదని ఈవిషయంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ కూడా గత అర్ధరాత్రి నగరంలోని పలు నీట మునిగిన ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, డిప్యూటి కమిషనర్ల పర్యవేక్షణలో 121 మన్సూన్ బృందాలు, 50కిపైగా స్టాటిక్ టీమ్స్, 19 సెంట్రల్ ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి. పలు ప్రాంతాల్లో 65చెట్లు కూలిపోగా వాటిని తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేపట్టమాని కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. వీటితో పాటు 395కుపైగా నీటితో నిలిచిన ప్రాంతాలను క్లియర్ చేశామని తెలిపారు.

కాల్‌సెంటర్‌కు ఫిర్యాదుల వెల్లువ

అత్యవసర పరిస్థితుల్లో 100కు 95ఫిర్యాదులు, ఆన్‌లైన్ జీహెచ్‌ఎంసీకి 87, మైజీహెచ్‌ఎంసీయాప్ ద్వారా 67 ఫిర్యాదులు అందగా వీటిలో 70 మినహా మిగిలిన అన్నింటినీ పరిష్కరించామనికమిషనర్ తెలిపారు. 4,180 విద్యుత్ ఫిర్యాదులు అందాయని, ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయని, ఐదు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయని పేర్కొన్నారు. నీట మునిగిన బస్తీలకు ఆహారం అందజేత, వర్షం వల్ల నీటమునిగిన లోతట్టు కాలనీలు అయిన దీప్తిశ్రీనగర్, మదీనగూడ తదితర ప్రాంతాల్లో ఆహార పొట్లాలు అందజేశామని కమిషనర్ తెలిపారు.



మహార్దర్శనం

ఖైరతాబాద్‌కు పోటెత్తిన భక్తజనం • తొలిరోజు 50వేల మంది హాజరు

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం తొలిరోజు 50వేల మంది భక్తులు మహాగణపతిని దర్శించుకున్నారు. రాత్రి 8 గంటల నుంచి ఎడతెరిపి లేని వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. వర్షంలోనూ భక్తులు తరలివచ్చారు. ఇక శనివారం 30–40 వేల మంది భక్తులు వచ్చారని ఉత్సవ కమిటీ సభ్యుడు సింగరి సుదర్శన్ తెలిపారు. వర్ష ప్రభావంతో భక్తుల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. – ఖైరతాబాద్

తొలిపూజలో గవర్నర్ దంపతులు..

మహాగణతికి గవర్నర్ దంపతులు తొలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ... ఎలాంటి విఘ్నాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. వచ్చే ఏడాది ఖైరతాబాద్ మహాగణపతిని ఎకోఫ్రెండ్లీగా తయారు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్ విజయారెడ్డి, శిల్పి రాజేంద్రన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగరి సుదర్శన్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.





10 అడుగుల అగరబత్తి

వెస్ట్‌గోదావరి ఏలూరులోని అంబికా దర్బార్ అగరబత్తుల కంపెనీ మహాగణపతికి 10 అడుగుల అగరబత్తిని సమర్పించింది. దీన్ని ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి వెలిగించారు. ప్రతి ఏడాది ఖైరతాబాద్ గణపతికి ఈ కంపెనీ అగరబత్తిని సమర్పిస్తోంది. 12 మంది నాలుగు రోజులు శ్రమించి దీనిని తయారు చేశారని కంపెనీ డైరెక్టర్ అంబికా రామాంజనేయులు తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ ఎల్.మహేందర్ పాల్గొన్నారు.



మహాగణపతిని దర్శించుకునేందుకు శనివారం రాత్రి బారులు తీరిన భక్తులు

కండువా, జంధ్యం సమర్పణ

ప్రతి ఏడాదిలాగే ఖైరతాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాగణపతికి కండువా, జంధ్యం, గరికమాల సమర్పించారు. శుక్రవారం ఉదయం 8గంటలకు కోలాటం, కోయ డ్యాన్స్, డప్పువాయిద్యాలతో ప్రారంభమైన ర్యాలీని హోంశాఖ సెక్రటరీ అనితారాజేంద్రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి పార్థసారథి, హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ శ్రీధర్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, నిమ్స్ డైరెక్టర్ మనోహర్, ఉస్మానియా వర్సిటీ వీసీ రామచంద్రం, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కడారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఏలె స్వామి, గౌరవ అధ్యక్షుడు గుర్రం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.





మహాగణపతిని దర్శించుకున్న ఎంపీ కవిత, చిత్రంలో కార్పొరేటర్ విజయారెడ్డి



ఉస్మాన్‌గంజ్: లవ్ హైదరాబాద్ గణపతి

విభిన్నం.. వినూత్నం


వినాయకుడు




మండపాల్లో కొలువుదీరిన విభిన్న గణపతులు సిటీజనులను ఆకట్టుకుంటున్నాయి. బాహుబలి గణపతి, వేంకటేశ్వరస్వామి, నరసింహాస్వామి, డమరుకం గణపతి.. ఇలా ఒకటేమిటి.. ఎన్నెన్ని రూపాల్లోనో ఏకదంతుడు.



నాంపల్లి: విజయ్‌పురి కాలనీకి చెందిన కుశలవ్ కుమార్ తయారు చేసిన కాగితపు గణపతి









పాతబస్తీ: బేటీ బాచావో.. బేటీ పడావో గణపతి

చింతల్ బస్తీ: లక్ష్మీనరసింహస్వామి గణపతి

కవాడిగూడ: యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 65 అడుగుల భారీ మట్టి వినాయకుడు

నాణ్యమైన విద్య అందించాలి



బంజారాహిల్స్: మారుతున్న పరిస్థితులకనుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకునేలా మరింత నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా దేశంలోని సార్వత్రిక విశ్వ విద్యాలయాలు పని చేస్తున్నాయని ఉత్తరాఖండ్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 36వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్‌రావు లెర్నర్ సెంటరిక్ ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సిస్టమ్– ట్రెండ్స్ అండ్ కన్సర్న్స్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. దూర విద్య విధానంలో విద్యార్థి సేవలు నాణ్యమైన మెటీరియల్ విద్యార్థులకు చాలా ఉపయుక్తం అన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కె.సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు జేఏసీతో మాకు సంబంధం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాశెట్టి ఆనంద్‌కుమార్

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలో ఉన్న మున్నూరుకాపు సంఘాలన్నీ తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ పరిధిలోనే అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్నాయని మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాశెట్టి ఆనంద్‌కుమార్ తెలిపారు. శనివారం కాచిగూడలోని మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వంద సంవత్సరాల చరిత్ర గల మున్నూరుకాపు మహాసభనే అన్ని సంఘాలకు మాతృ సంస్థఅని, ఇప్పుడు కొత్తగా ఎవరికి వారుగా తమ స్వలాభం కోసం, రాజకీయ అవసరాల కోసం ఏర్పాటు చేసుకుంటున్న సంఘాలతో మున్నూరుకాపు మహాసభకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కొంతమంది మున్నూరుకాపు జేఏసీ ఏర్పాటు చేసి మహాసభ పేరుతో సంఘాలను ఏర్పాటు చేయడం తగదని, అలాంటి వారి పట్ల మున్నూరుకాపులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రతినిధులు బండి శ్రీనివాస్‌రావు, ఎనుగుల మాణిక్ ప్రభు, ఆది నాగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటికి దారేదీ?

- నీట మునిగిన కాలనీలు
- నాలాను ఆక్రమించిన సీబీఆర్ ఎస్టేట్



10 అడుగులకు కుచించుకుపోయిన నాలా



నాలాకు అడ్డంగా పోసిన మట్టిని తొలగించడంతో సెల్లార్‌లోకి వెళుతున్న నీరు



సెల్లార్లలోని వరద నీటిని మోటార్ల సహాయంతో బయటకు తోడుతున్న దృశ్యం

గచ్చిబౌలి: శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దీప్తిశ్రీనగర్‌ను వరద నీరు ముంచెత్తింది. రాత్రి 12 నుంచి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. కారు చీకట్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. సెల్లార్లలో నీరు చేరడంతో వాహనాలు నీట మునిగాయి. 12 కాలనీలు జలమయమయ్యాయి. 35 అపార్ట్‌మెంట్ సెల్లార్‌లలో వర్షపు నీరు చేరింది. దశాబ్ద కాలంగా చందానగర్ డివిజన్‌లోని దీప్తి శ్రీ నగర్ వరద నీటిలో మునుగుతూనే ఉంది. అంతే కాదు సమీపంలోని చిన్న కాలనీలు వర్షం వచ్చిందంటే విలవిలలాడతాయి. ఇందుకు ప్రధాన కారణం నాలా కబ్జాకు గురికావడమే అని చెప్పవచ్చు.

నీట మునిగిన కాలనీలు

దీప్తిశ్రీనగర్, మియాపూర్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రోడ్డు, దోవా కాలనీ, బొల్లారం రోడ్డు, శ్రీకృష్ణ దేవరాయ కాలనీ, శాంతినగర్, ఆదర్శనగర్, కృషి నగర్, ఆర్‌టీసీ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, జనప్రియనగర్ , మదీనాగూడ కాలనీలను వరద నీరు ముంచెత్తింది. సీబీఆర్ ఎస్టేట్స్, తులసీరాం చాంబర్స్, సాయితేజా అపార్ట్‌మెంట్స్, పొట్లపల్లి అపార్ట్‌మెంట్స్, యశోధపల్స్, ఎన్‌వీఎం రెసిడెన్సీ, ఆర్‌వీ మాన్యత, గ్రీన్ హిల్స్ అపార్ట్‌మెంట్ల సెల్లార్‌లలో వరద నీరు పెద్ద ఎత్తున చేరింది.

రాత్రి వరద భీభత్సం

శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి ఒంటి గంట వరకు 12 సెంటీమీటర్ల వర్షం కురియడంతో మియాపూర్‌లోని ఈర్లచెరువు, కాయిదమ్మకుంట, పటేల్ చెరువుల నుంచి ఒక్కసారిగా వద్ద ఎత్తున వరద వచ్చింది. దీప్తిశ్రీనగర్ ప్రధాన రహదారిపై 4 అడుగుల లోతులో వరద నీరు ప్రవహించిది. జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టడం, వర్షం రాకపోవడంతో వరద తగ్గుముఖం పట్టింది. ఉదయం 8 గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు.

నాలాల కబ్జానే వరదకు కారణం

12 కాలనీలు నీట మునిగేందుకు గంగారం చెరువు నాలా కబ్జాకు గురికావడమే కారణమని చెప్పవచ్చు. పటేల్‌చెరువు నుంచి గంగారం చెరువు వరకు దాదాపు 2 కిలోమీటర్ల పొడవునా నాలా ఉంది. నాలా దాదాపు 40 అడుగుల విస్తీర్ణంలో ఉంది. ముఖ్యంగా దీప్తిశ్రీనగర్‌లో 13 ఏళ్ల క్రితం టీడీపీ నాయకుడు, ప్రస్తుతం టీఆర్ ఎస్‌లో కొనసాగుతున్న నేత నాలాను ఆక్రమించారు. కేవలం నాలా 5 అడుగులకే పరిమితం చేశారు. ఆ ఐదడుగుల నాలాపై కూడా స్లాబ్ వేశారు. సీబీఆర్ ఎస్టేట్ పేరిట భారీ అపార్ట్‌మెంట్‌ను నాలాను కబ్జా చేసి నిర్మించారు. దీంతో కిందవైపు వరద నీరు కిందివైపుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వరద నీరు రోడ్లపై కాలనీలలో ప్రవహిస్తోంది.

జీసీబీతో మట్టి తొలగింపు

హాఫీజ్‌పేట్ డివిజన్ కాయిదమ్మ కుంట నుంచి గంగారం చెరువులోకి వచ్చే వరద నీటి కాలువను అక్రమంగా ఒక బిల్డర్ అపివేయడంతో పై ఉన్న ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యాయి. కొద్ది రోజుల క్రితం దీప్తీశ్రీనగర్ ప్రధాన రహదారిలో సహజ సిద్ధంగా ఏర్పడిన నాలాను అక్రమించి ఓ బడా నిర్మాణ సంస్థ నిర్మాణాన్ని చేపట్టింది. సెల్లార్లు తవ్వడంతో నీరు సెల్లార్‌లోకి రాకుండా అడ్డుగా మట్టిని పోయడంతో వరద ఉధృతి తీవ్రమైంది. మియాపూర్ ఏసీపీ రవికుమార్, సీఐ హరిశ్చంద్రారెడ్డిలు నాలాకు అడ్డుగా ఉన్న మట్టిని జేసీబీల సహాయంతో తొలగించారు.

వర్షంతో జాగారం



సనత్‌నగర్ డివిజన్‌లో ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి

సనత్‌నగర్: వరుణుడి ప్రకోపానికి సనత్‌నగర్ నియోజకవర్గం వణికిపోయింది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఇళ్ళలోకి భారీగా చేరిన వరదనీటితో ఆయా ప్రాంతవాసులు రాత్రంతా జాగారం చేశారు. కరెంటు సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. ఈ పరిస్థితి బే గంపేట్ నాలా పరివాహక ప్రాంతాలైన అల్లంతోటబావి, మయూరిమార్గ్, బ్రాహ్మన్‌వాడీ, ఓల్ కస్టమ్స్‌బస్తీ, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో మరోసారి నెలకొంది. అయితే ఆయా ప్రాంతాల్లో ముంపు సమస్య కొత్తేమీ కాదు. కూకట్‌పల్లి నుంచి వచ్చే వరదనీటి కారణంగా పరివాహక ప్రాంతాలైన ఆ బస్తీలను ముంచెత్తడం పరిపాటిగా మారింది.

ముంపు బాధిత ప్రాంతాలపై ముందే హెచ్చరించిన సాక్షి..

కూకట్‌పల్లి నుంచి హుస్సేన్‌సాగర్‌కు వెళ్ళే నాలా బేగంపేట్ వద్ద డంపింగ్‌యార్డుగా మారిందని, దీంతో ముంపు సమస్య తప్పదని ఆగస్టు 12న 'సాక్షి' హెచ్చరించింది. ఏమ'నాలా' అన్న శీర్షికన నాలాతో ఎదురయ్యే ముంపు తీవ్రతపై ప్రత్యేక కథనం ప్రచురించింది. అయినా అధికారుల్లో చలనం లేకుండాపోయింది.

ముంపు బాధితులను ఆదుకుంటాం: మంత్రి తలసాని

బేగంపేట, సనత్‌నగర్ డివిజన్‌లలో ముంపు ప్రాంతాలను తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం రాత్రి పరిశీలించారు. ముంపు బాధితులను పరామర్శించి ఆదుకుంటామని హామీనిచ్చారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బేగంపేట్‌లోని వరద బాధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

విరిగిపడిన కొండచరియలు



మహేంద్రహిల్స్‌లో రోడ్డుకు అడ్డుగా పడిన కొండచరియలను జేసీబీ సహాయంతో తొలగిస్తున్న దృశ్యం

మారేడుపల్లి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మహేంద్రహిల్స్‌లో కొండచరియలు విరిగి రోడ్డుకు అడ్డుగా పడ్డాయి. కంటోన్మెంట్ 5వ వార్డులోని మహేంద్రహిల్స్ త్రిమూర్తికాలనీ, రోడ్–9 మూలమలుపు వద్ద గుట్టపై ఉన్న భారీబండరాళ్లు శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా రోడ్డుపై పడ్డాయి. కంటోన్మెంట్ సిబ్బంది జేసీబీ సహాయంతో బండరాళ్లను తొలగించారు.

మేడ్చల్ జిల్లాలో మోస్తరు వర్షం

సాక్షి, మేడ్చల్ జిల్లా:

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, మురికివాడలు జలమయంగా మారాయి. గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటంతో మురికి నీటితో వరద నీరు కలిసి పలు ప్రాంతాల్లోని రోడ్లు జలమయంగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. భారీగా కురిసిన వర్షాలతో అనేక చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. నాగారం, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, చీర్యాల తదితర గ్రామాల్లోని పలు కాలనీల్లోకి వరద నీరు రావటంతో జలమయంగా మారాయి. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ కలెక్టర్ ఎంవీరెడ్డి అధికారులను ఆదేశించారు.

అప్రమత్తంగా ఉండండి

కీసరటౌన్: రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున జిల్లా అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎంవి. రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే జిల్లా కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంలకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సురేందర్ రావు, ఆర్డీవోలు హనుమంతరెడ్డి, మధుసూధన్‌లు, డీపీఓ సురేష్‌మోహన్,దాస్యానాయక్, సౌమ్య, సత్రార్ తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్‌రూం ఫోన్ నెంబర్లు

కలెక్టరేట్–040–29700826,డీపీఓ కార్యాలయం –040–29700835
వైద్యారోగ్యశాఖ– 040–29700830,
విద్యుత్‌శాఖ– 040–23433311,9491039018

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.

జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే



20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
 1) "Sorry" by Justin Bieber
 2) "Gangnam Style" by Psy
 3) "See You Again" by Wiz Khalifa
 4) "Blank Space" by Taylor Swift
 5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
 1) D. Subbarao
 2) Dr. Y.V. Reddy
 3) C. Rangarajan
 4) Raghuram Rajan
 5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
 1) Punjab 2) Haryana
 3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
 1) Justice Manmohan Singh
 2) Justice V.K. Shali
 3) Justice Suresh Kait
 4) Justice Mukul Mudgal
 5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
 1) Syed Ghayorul Hasan Rizvi
 2) George Kurian
 3) Sunil Singhi
 4) Vada Dasturji Khurshed
 5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
 1) Shah Rukh Khan
 2) Salman Khan
 3) Aamir Khan
 4) Akshay Kumar
 5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
 1) C.E. Morgan
 2) Colson Whitehead
 3) Adam Haslett 4) Kelly Link
 5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
 1) USA 2) China 3) Japan
 4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
 1) Turkey 2) Yemen
 3) Syria 4) Greece
 5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
 1) World Tuberculosis Day
 2) World Rabies Day
 3) World Heart Day
 4) World Kidney Day
 5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
 1) Paris 2) Vienna 3) Rome
 4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
 1) Christiana Figueres
 2) Patricia Espinosa
 3) Federica Mogherini
 4) Sylvie Goulard
 5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
 1) Seoul 2) Beijing
 3) Shanghai 4) Hongkong
 5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
 1) Justice Anna Chandy
 2) Justice Leila Seth
 3) Justice Fathima Beevi
 4) Justice Sujata Manohar
 5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
 1) Hong Kong
 2) Switzerland 3) Singapore
 4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
 1) Zurich, Switzerland
 2) Frankfurt, Germany
 3) Marseille, France
 4) Nairobi, Kenya
 5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు- ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షలో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.



గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన విషయాలపై బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో పీస్ కమిటీ మెంబర్స్‌తో శనివారం సమీక్ష సమావేశంలో చర్చిస్తున్న పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి, తదితరులు

ముగిసిన జైనుల ప్రపంచ క్షమార్పణ పండుగ



బన్సీలాల్‌పేట్: జైనులు ఎంతో పవిత్రంగా నిర్వహించుకొనే ప్రపంచ క్షమార్పణ పండుగ శనివారం ఘనంగా ముగిసింది. సికింద్రాబాద్ రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన వేడుకల్లో పెద్ద ఎత్తున జైనులు పాల్గొన్నారు. ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఇళ్లను అందంగా తీర్చిదిద్దుకుంటారు. చేసిన తప్పులకు క్షమార్పణ కోరుకుంటారు. జైన గురు శ్రీప్రవీణ్ రిషి ఉపాధ్యాయ పర్యవేక్షణలో పండువ జరిగింది.

రైల్వే గోదాంలో అగ్ని ప్రమాదం

రసూల్‌పురా: రైల్వే కాంట్రాక్టు సంస్థకు చెందిన గోదాంలో అగ్నిప్రమాదం జరిగి సుమారు రూ.2 కోట్ల విలువైన పీవీసీ వైర్ కాయిల్స్, మెయింటెనెన్స్ మీటర్స్, టూల్ కిట్స్ తదితర సామగ్రి దగ్ధమయ్యాయి. కలింటి రైల్ నిర్మాణ్ మేనేజర్ మురళీకృష్ణ వివరాల ప్రకారం బోయిన్‌పల్లిలో జాతీయ రహదారికి ఆనుకుని ఎంఎంటీఎస్ రైల్ రెండో దశ పనులు కొనసాగుతున్నాయి. దీంతో గోదాంలు ఏర్పాటు చేసి అందులో సామగ్రి భద్రపరిచారు. శుక్రవారం అర్ధరాత్రి మంటలు వ్యాపించడాన్ని గమనించిన గార్డులు అగ్నిమాపక విభాగానికి సమాచారం ఇచ్చారు. ఫైరింజన్ మంటలను ఆర్పివేసింది. అప్పటికే రూ.2 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఘటన స్థలాన్ని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఉన్నతాధికారులు సందర్శించారు. ప్రమాదంపై బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో వినాయక చవితి పూజలు

సాక్షి, సిటీబ్యూరో: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మొదటి పూజ చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించి తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి పుత్తా ప్రతాప్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాఘవరెడ్డి, ఏపీ స్టేట్ సెక్రటరీ బసిరెడ్డి సిద్ధారెడ్డి, భవనం భూషన్, నాయకులు బి.మోహన్ కుమార్, రమణారెడ్డి, బెంబడి శ్రీనివాస్‌రెడ్డి, సుందర్, రాఘవనాయుడు, రాజశేఖర్ రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న వైవీ సుబ్బారెడ్డి తదితరులు

'షీ ఫర్ హర్' వలంటీర్‌కూ వేధింపులు

సాక్షి, సిటీబ్యూరో: కాలేజీల్లో అబ్బాయిల నుంచి వేధింపులకు గురవుతున్న అమ్మాయిల సమస్యలను రాచకొండ పోలీసులకు తెలిపేందుకు 'షీ ఫర్ హర్' వలంటీర్‌గా పనిచేస్తున్న అమ్మాయి బహిరంగ ప్రాంతంలో ఈవ్‌టీజింగ్‌కు గురైంది. జవహర్‌నగర్‌లోని విజ్ఞాన భారతి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఈ అమ్మాయి కాలేజీకి వెళ్లి, తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ మహమ్మద్ జాఫర్ ప్రేమ పేరుతో వేధింపులు ఎక్కువయ్యాయి. 18న కాలేజీకి వెళుతున్న సమయంలో ఆపి ప్రేమించాలని బలవంతం చేశాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.

ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తోంది

ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్

రాయదుర్గం: స్టార్టప్, ఇతర రంగాల్లో వేగవంతమైన అభివృద్ధితో ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తోందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)లో శనివారం ఆసియా ఖండంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫెస్టివల్‌గా పేరొందిన 5వ విడత ఆగస్ట్ ఫెస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో ప్రపంచస్థాయి సమావేశానికి హైదరాబాద్ నగరం వేదిక కాబోతోందన్నారు. నవంబర్ 28–30 తేదీల్లో గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్–2017ను హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్నారన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా నుంచి వచ్చే బృందానికి ఆ దేశ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకాట్రంప్ నాయకత్వం వహిస్తోందని పేర్కొన్నారు. అమెరికా బృందానికి ఇవాంకాట్రంప్ నాయత్వం వహించడంతో ప్రపంచ దృష్టి నగరంపై పడిందన్నారు. అంతకుముందు ఈ ఫెస్ట్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు, మెంటర్ రమణగోగుల, సీనియర్ యూరోపియన్ బిజినెస్ జర్నలిస్ట్ రాబిన్ వాటర్స్ ప్రారంభించారు. ఇందులో 12వేల మంది వరకు స్టార్టప్ నిర్వాహకులు, 100 మంది స్పీకర్లు, 300 మంది ఇన్వెస్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ది పీక్ బీసీ ఈజిప్ట్ వ్యవస్థాపకులు హాతీమ్ అబులెజ్, హగ్‌ఇన్నోవేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ రాజ్ నెరవెతి, న్యూ ఫ్లోట్స్ సీఈఓ జస్మిందర్‌సింగ్‌గులాటి తదితరులు ప్రసంగించారు.



ఆగస్ట్ ఫెస్ట్‌లో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్

'కళా ఉత్సవ్' అదుర్స్

సనత్‌నగర్: జానపదం, గ్రామీణ నృత్యరీతుల సమ్మేళనం ఒకవైపు... సంప్రదాయ కూచిపూడి నృత్యఝరి మరో వైపు... పాశ్చాత్య సంగీత హోరులో స్టెప్పులు ఇంకోవైపు... వెరసి భారతీయ సంప్రదాయ నృత్య ప్రదర్శనలు సందర్శకులను కట్టిపడేశాయి. స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ డి.మల్లేష్‌గుప్తా స్మారక అంతర్ పాఠశాలల భారతీయ జానపద నృత్య పోటీల కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. 'కళా ఉత్సవ్' పేరిట సనత్‌నగర్‌లోని హిందూ పబ్లిక్ స్కూల్‌లో శనివారం జరిగిన పోటీల్లో నగర వ్యాప్తంగా 14 సీబీఎస్‌ఈ పాఠశాలలకు చెందిన 28 జట్ల నుంచి 340 మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన కనబర్చారు. విజేతల బహుమతులను ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త, జయరాజ్ స్టీల్స్ ఇస్పాట్ లిమిటెడ్ ఎండీ సజ్జన్ కుమార్ గోయంకా అందజేశారు. స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు, బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, ప్రతినిధులు చంద్రకళాయాదవ్, డాక్టర్ హెచ్‌ఎన్ త్రిపాఠి, డి.చంద్రశేఖర్‌గుప్తా, సూర్యనారాయణరావు, హిందూ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో అతిథులు

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన



ఐఐసీటీలో పర్యటిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరీ తదితరులు

తార్నాక: రాష్ట్రంలో ప్రజాభిప్రాయాలకు విలువ లేకుండా పోయిందని, ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి పేర్కొన్నారు. శనివారం తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ)ని ఆమె కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోదండరెడ్డి, మర్రిశశిధర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఐఐసీటీలో జరుగుతున్న పరిశోధనలపై ఆమె డైరెక్టర్, ఇతర శాస్త్రవేత్తలతో చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బాధితులు, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఫార్మా కంపెనీల బాధితులు ఆమెకు వినతి పత్రాలు అందజేశారు. రేణుకా చౌదరీ, మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరంలో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ సరిగ్గా జరగలేదని, ఈ ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాల దృష్ట్యా స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో చేపట్టిన ఫార్మా కంపెనీల వల్ల తీవ్ర కాలుష్యం వెదజల్లి అది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీనిపై సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినా కనీసం పాటించడంలేదన్నారు. పభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు.

న్యాయవాదుల హక్కులను కాలరాసేవిధంగా బిల్లు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అడ్వకేట్స్ చట్ట సవరణ బిల్లు 2017ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) తెలంగాణ అధ్యక్షుడు జి.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ నెల 28న హైకోర్టు గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ లా కమిషన్ ఇచ్చిన 266వ రిపోర్టు ప్రకారం, అడ్వకేట్స్ చట్టం 1961కి సవరణలు ప్రతిపాదిస్తూ 2017 న్యాయవాదుల చట్టం(సవరణ) బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని అన్నారు. ఈ బిల్లు న్యాయవాదుల హక్కులను కాలరాసేవిధంగా ఉండటమే కాకుండా బార్ కౌన్సిల్ ఉనికిని, అస్థిత్వాన్ని, దాని స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేవిధంగా ఉందని అన్నారు. ఐలు ఉపాధ్యక్షుడు కె.పార్థసారథి, ఐలు హైకోర్టు కన్వీనర్ ఎన్.మాధవరావు, ఐలు రాష్ట్ర నాయకులు బి.శ్రీధర్, ఆర్.నారాయణరెడ్డి, డి.ప్రవీణ్, డి.శ్రీనివాస్, ఎల్‌ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ సిరాజుద్దిన్, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్ తదితరులు

కేటీఆర్‌కు మంచు లక్ష్మి బహిరంగ లేఖ

బంజారాహిల్స్: మంత్రి కేటీఆర్‌కు సినీ నటి మంచు లక్ష్మి ట్విట్టర్‌లో బహిరంగ లేఖ రాశారు. వినాయక చవితి సందర్భంగా నగరంలో రోడ్లు దెబ్బతింటున్న వైనాన్ని, జరుగుతున్న నష్టాన్ని ప్రస్తావించారు. వినాయక మండపాలు నిర్మించడానికి, స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసేందుకు ఇష్టారాజ్యంగా రోడ్లను తవ్వుతున్నారని ఫిలింనగర్ రోడ్ నెం.1లో మోహన్‌బాబు ఇంటి ముందే రోడ్డును తవ్విన దృశ్యాన్ని చూసినట్లు ఆ ఫొటోను కూడా ట్వీట్ చేశారు. గణపతి విగ్రహాలను తరలించడానికి అడ్డంగా ఉన్న కేబుల్ వైర్లను, చెట్ల కొమ్మలను కూడా కట్ చేశారని, వీటిని తిరిగి బాగు చేసే బాధ్యత ఎవరు తీసుకుంటారో ఒక పౌరురాలిగా తాను తెలుసుకోవాలని అడుగుతున్నట్లు పేర్కొన్నారు. స్పందించిన మంత్రి చర్యలు తీసుకుంటానన్న నమ్మకం వ్యక్తం చేశారు.

తెలంగాణ హైకోర్టు ఏర్పాటు చేయాలి

సుల్తాన్‌బజార్: రాష్ట్ర విభజన జరిగి మూడేళ్లవుతున్నా హైకోర్టు విభజన జరగకపోవడంతో అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, హైకోర్టు విభజనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు సాధన కమిటీ చైర్మన్ నజీర్‌ఖాన్, కో–చైర్మన్ జ్యోతికిరణ్, కన్వీనర్ జయవింధ్యాల కోరారు. శనివారం హైదర్‌గూడ ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు వల్ల తెలంగాణలోని పౌర సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని, సత్వరమే న్యాయమూర్తులను నియమించాల్సిన అవసరం ఉందన్నారు.

కారులో మంటలు



ఖైరతాబాద్: కారులోంచి ఉన్నట్టుండి మంటలు చెలరేగిన ఘటన సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... శనివారం సాయంత్రం చింతలబస్తీ నుంచి బేగంపేట్ వైపునకు వెళ్తున్న కారు ఏపీ09 సిడబ్ల్యూ 7746 (రినాల్డ్ డస్టర్) కారు లక్డీకాపూల్ లోటస్ హాస్పిటల్ వద్దకు రాగానే వెనుక వైపు నుంచి మంటలు రావడంతో గమనించిన మహ్మద్ వసీం వెంటనే కారు ఆపి కిందకు దిగాడు. అప్పటికే మంటలు కారు ముందు, వెనుక భాగంలో ఎగిసి పడటంతో కారు కాలిపోయింది. కారులో ఉన్న ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మహ్మద్ వసీం అనీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

హైదరాబాద్ | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

జన్మదిన శుభాకాంక్షలు



వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో జిల్లా నాయకులు

జవహర్‌నగర్: వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం పార్టీ జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల డానియేల్ ఆద్వర్యంలో జిల్లా నాయకులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కీసర మండల అధ్యక్షుడు ఉద్దెమర్రి సోమన్న, జిల్లా నాయకులు పి.ప్రవీణ్‌కుమార్, వేమూరి వెంగల్, గాదరి రాజయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్‌రూరల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ సర్పంచ్ ప్రమీలారెడ్డి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ ప్రేమలతతో కలిసి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలి

శామీర్‌పేట్: మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాక్సిన్ టీకాల కార్యక్రమాన్ని శనివారం అలియాబాద్ జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రామ సర్పంచ్ గాదే గౌరికుమారి ప్రారంభించారు. పిల్లలకు ఎంఆర్ టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, ఎఎన్‌ఎం, ట్రైనీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గాంజెల్స్ : కొనండి సింగిల్ బెడ్ మరియు పొందండి ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995 ₹ 9,999 EMI ₹ 477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్ ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
కొనండి 1 పొందండి 1 ఉచితం
2 డోర్ MRP ₹ 32,500 ₹ 15,999
4 డోర్ MRP ₹ 46,500 ₹ 26,999
EMI ₹ 763
షూ ర్యాక్
ఫెర్న్ : 2 డోర్ MRP ₹ 3,998 ₹ 1,999
వీనస్ : 3 డోర్ MRP ₹ 5,998 ₹ 2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్ MRP ₹ 5,500 ₹ 1,999
మొనాకో MRP ₹ 9,500 ₹ 3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
ఏదైనా కాట్ కొనండి & పొందండి పరుపు ఉచితం
ఏదైనా సోఫా సెట్ కొనండి & పొందండి సెంటర్ టేబుల్ ఉచితం
మ. 1.00 గం. లోగా షాపింగ్ చేయండి & ఆశ్చర్యకరమైన బహుమతి పొందండి
An ISO-9001:2008 Certified Company
BANTIA Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : ✆ 040-27841562/63/65 కొంపల్లి : ✆ 93905 88000 / 27841563 అత్తాపూర్ : ✆ 32956006 / 35957007 కూకట్‌పల్లి : ✆ 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : ✆ 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : ✆ 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : ✆ 27841563/93931 30921 బోడుప్పల్ : ✆ 29704550 / 27841562/63

సాక్షి హైదరాబాద్
కూకట్‌పల్లి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



న్యూస్ బాక్స్

నేడు మెగా వైద్య శిబిరం..

ఆల్విన్‌కాలనీ : కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీ జాతీయ రహదారిలోని రామ్‌దేవ్ రావ్ మెమోరియల్ ఆసుపత్రి 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి ఇన్‌చార్జి యోబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో నేత్ర పరీక్ష, న్యూరోపతి,ఎముకల దృఢత్వ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఏసియన్ మల్టీస్పెషాలిటీ ఆధ్వర్యంలో..

మోతీనగర్ : మోతీనగర్ చౌరస్తాలో గల ఏసియన్ మల్టీస్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం డాక్టర్ శారద ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర వాసులందరూ వినియోగించుకోగలరు.

రేపు 'డయల్ యువర్ ఆర్టీసీ అధికారి'

మూసాపేట : కూకట్‌పల్లి ఆర్‌టిసి డిపోలో డయల్ యువర్ ఆర్‌టిసి అధికారి కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు బస్సు సమస్యలు, సూచనలు,బస్ బే సమస్యలు తెలుపవచ్చని అన్నారు. డయల్ యువర్ ఆర్‌టిసి కార్యక్రమంలో డిపో మేనేజర్‌తో పాటు డి.వి.ఎం. దేవదానం పాల్గొనున్నట్లు తెలిపారు. ఫోన్‌నెంబర్ 9959226148, 9959226151ను సంప్రదించాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరం

భాగ్యనగర్ కాలనీ : సినీనటుడు బాలకృష్ణ 101 చిత్రం పైసా వసూల్ చిత్రం సెప్టెంబర్ 1వ తేదీన విడుదల సందర్భంగా హైదర్‌నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాలులో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తునట్లు రంగారెడ్డి జిల్లా బాలయ్య యువసేన నిర్వాహులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ రక్తదాన శిబిరానికి పైసా వసూల్ చిత్ర దర్శకుడు పూరీ జగన్నాథ్, నిర్మాత ఆనందప్రసాద్, సినీ నటుడు నందమూరి తారకరత్న హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు న్యాయపరమైన విజ్ఞానం కలిగి ఉండాలి

మియాపూర్ : ప్రతి ఒక్కరికి న్యాయ పరమైన విజ్ఞానం కలిగి ఉండాలని మియాపూర్ 9వ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 18,19 పేజీల్లో

వర్ష బీభత్సం



శ్రీహరినగర్ వసుంధర ఆస్పత్రి వెనుక రోడ్డులో వర్షపు నీరు



ఖైత్లాపూర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం



జవహర్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎంవీరెడ్డి



దీనదయాళ్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్



జేఎన్‌టీయూహెచ్ వద్ద కూలిన ప్రహరీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఈఈ చంద్రశేఖర్



శక్తినగర్‌లో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ హరిచందన, బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్యరెడ్డి



ప్రభుత్వ పాఠశాలలో చేరిన వర్షపునీరు..



ఈనాడు హోమ్స్‌లో చేరిన వర్షపు నీరు



మెట్రో ఎదురుగా ఎదురుగా ఉన్న రోడ్డు జలమయం..

కేపీహెచ్‌బీకాలనీ: ఉధృతంగా కురిసిన వర్షంతో కేపీహెచ్‌బీకాలనీలోని పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ప్రహరీగోడలు కూలిపోవడంతో పాటు చెట్లు కూలిపోయి రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగింది. శుక్రవారం రాత్రంతా నిరంతరాయంగా కురిసిన వర్షంతో ఇళ్లలోనుంచి ఎవరూ బయటకు రాలేదు. ఇళ్ల బయట రోడ్లపై పార్కుచేసిన వాహనాలతో పాటు పలు వస్తు సామాగ్రి రోడ్లపై పొంగిపొర్లిన వరదనీటిలో కొట్టుపోయాయి. ప్రధానంగా ధర్మారెడ్డిఫేజ్ 1లోని ప్లాట్ నెంబర్ 53లో నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని చదును చేసి ఉంచారు. దీంతో ఏకధాటిగా కురిసిన వర్షంతో పక్కనే ఉన్న బహుళ అంతస్థుల భవనం ప్రహరీగోడ కూలిపోయి వరదనీరంతా ఆ భవనంలోని పార్కింగ్ మీదుగా దూసుకువెళ్లడంతో ఓ కారు, ద్విచక్రవాహనాలు వరదనీటిలో కొట్టుపోయాయి.

అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన

కేపీహెచ్‌బికాలనీ డివిజన్‌లో వర్షభీభత్సంతో కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శనివారం ఉదయం నుంచి ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆరవ ఫేజ్‌లోని సమస్యలతో పాటు తొమ్మిదవఫేజ్, ఫోరంమాల్ వద్ద రోడ్లపైనే నిలిచిన పోయిన నీటిని తొలగించేందుకు అధికారులతో కలిసి అడ్డుగా ఉన్న ర్యాంప్‌లను తొలగించారు. అదే విధంగా జేఎన్‌టీయూహెచ్, ఆరవ ఫేజ్ పార్కు నడుమ ఉన్న ప్రహరీగోడ కూలిన చోటును పరిశీలించారు. ప్రహరీగోడ కూలిపోయి పార్కులో వర్షంనీరు ముంచెత్తింది. దీంతో జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను పిలిపించి సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రూపాదేవితో పాటు పలువురు వార్డుకమిటీ సభ్యులు, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫతేనగర్ జలమయం....

బాలానగర్: శుక్రవారం కురిసిన వానకు ఫతేనగర్ డివిజన్ లోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీన్‌దయాళ్ నగర్‌లోని రోడ్లు , భరత్ నగర్ మార్కెట్టు వెళ్లు రహదారిపై నీళ్లు ప్రవహించాయి. డివిజన్‌లో 6 సెంమీ వర్షపాతం కురిసినట్లు అధికారులు అంచనావేశారు. శనివారం ఉదయం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ దీనదయాళ్‌నగర్‌లోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

బాలాజీనగర్ డివిజన్ పరిధిలో..

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగాయి. శ్రీహరి నగర్‌లోని వసుంధర ఆసుపత్రి వెనుక భాగంలో రోడ్డుపై వర్షపు నీరు చెరువులను తలపించాయి. ప్రజలు రాకపోకలకు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శక్తి నగర్‌లో ఇళ్లల్లోకి నీరు చేరాయి. ఖైత్లాపూర్, జవహర్‌నగర్, జనతా నగర్‌లలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరాయి. ప్రజలు నీటిని తోడుకోలేక పలు అవస్థలకు గురయ్యారు. ఖైత్లాపూర్, శక్తినగర్‌లలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి, జోనల్ కమీషనర్ హరిచందన, బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్యహరీష్ రెడ్డి పర్యటించారు.

నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

హస్మత్‌పేట చెరువు కట్టపై నేటి నుంచి నిమజ్జనాలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: హస్మత్‌పేట చెరువు కట్టపై వినాయక నిమజ్జనానికి వివిధ విభాగాల అధికారులు, పోలీసులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. వచ్చే నెల జరిగే వినాయక నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా అల్వాల్ పోలీసులు గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా జీహెచ్‌ఎంసీ అధికారులు వీధిదీపాలను, క్రేన్లను ఏర్పాటు చేసి, మండపాల నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్ పేట్ చెరువు గట్టుపై నిమజ్జనానికి ప్రస్తుతం భారీ క్రేన్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో మరో మూడు భారీ క్రేన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే చెరువు పరిసర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా మూడు 500 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను, 125 కేవీ జనరేటర్‌ను బోయిన్‌పల్లి టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ అధికారులు ఏర్పాటు చేశారు. జలమండలి అధికారులు నిమజ్జనానికి వచ్చే ప్రజలకు వాటర్ ప్యాకెట్ల ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బందోబస్తు..

హస్మత్‌పేట చెరువులో ప్రతి సంవత్సరం వెయ్యికి పైగా విగ్రహాల నిమజ్జనం చేయటం జరుగుతుంది. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లను చేస్తున్నారు. ముఖ్యంగా నిమజ్జనాన్ని చూడటానికి వచ్చే ప్రజలకు ప్రమాదాలు చోటుచేసుకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తు చెరువులో పడ్డవారిని కాపాడటానికి గజ ఈతగాళ్లను, లేక్‌వ్యూ పోలీసులను ఏర్పాటు చేస్తున్నట్లు అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. చెరువు కట్టపై ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇద్దరు ఎస్సైలు, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. నగర పోలీసులతో పాటు జిల్లాల నుంచి అదనపు బలగాలు వస్తాయని, వచ్చిన తర్వాత బందోబస్తును ఏర్పాటు చేస్తామని అన్నారు. విగ్రహాలను ఎప్పటికప్పుడు నిమజ్జనం చేసి లారీలను తరలించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. చెరువు కట్టపై వన్‌వేను ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ప్రజలు ఈ విషయం గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన కట్టపై ఏర్పాటు చేస్తున్న పోలీసు కంట్రోల్ రూంలో తెలియ పర్చాలని కోరారు. నిమజ్జనంలో లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చెయ్యకూడదని సూచించారు. నిమజ్జన సమయంలో అనుమానాస్పద వ్యక్తులు తచ్చాడుతున్నట్టు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆదివారం నుంచి విగ్రహాల నిమజ్జనం మొదలవుతుందని తెలిపారు.


హస్మత్‌పేట్ చెరువు కట్టపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

నిమజ్జన పనులను పరిశీలించిన కలెక్టర్


నిమజ్జన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎంవీరెడ్డి, కార్పొరేటర్ కావ్యరెడ్డి

మూసాపేట : కూకట్‌పల్లి ఐడిఎల్ చెరువు వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జన పనులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి. రెడ్డి బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల కావ్య హరీష్ రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయా అధికారులకు సూచించారు. పోలీస్, ట్రాఫిక్, జిహెచ్‌యంసి, వాటర్, హెల్త్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి భుజంగరావు, తహాశీల్దార నాగరాజు, ఉపకమీషనర్ నరేందర్ గౌడ్,డిఇ గోవర్ధన్ గౌడ్, నీటి పారుదల శాఖ డిఇ కిషోర్, ఎలక్ట్రికల్ డిఇ శ్రీనివాసరెడ్డి,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా సమస్యలు పరిష్కరించాలి


శ్రీనివాసరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మోతీనగర్ : సంక్షేమ సంఘాలు రాజకీయాలకు అతీతంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఇటీవల అల్లాపూర్ డివిజన్‌లోని జనప్రియనగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా భారీ మెజార్టీతో గెలిచిన కొండం శ్రీనివాసరెడ్డి శనివారం ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ సబిహా బేగంలను వేరు వేరుగా కలిసి ఆశీస్సులు పొందారు.

కేంద్రమంత్రి దత్తాత్రేయ ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న కేంద్రమంత్రి దత్తాత్రేయ తదితరులు


వినాయక పూజల్లో వైఎస్సార్‌సీపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా, రుక్మిణీ దంపతులు

కూకట్‌పల్లి : వినాయక నవరాత్రి ఉత్సవాలు కూకట్‌పల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయినేని సూర్యప్రకాశ్‌రావు, సిహెచ్. హనుమంతరావు, అర్సనపల్లి సూర్యారావు, చౌదరి సూర్యారావు, బి.రామారావు, నాయినేని పద్మారావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, ములుగు ప్రకాశ్‌రావులు పాల్గొన్నారు.

రూ. 230 కోట్లతో నాలాల విస్తరణ

మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.230 కోట్లతో నాలాను విస్తరించడం జరుగుతోందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం చందానగర్, మియాపూర్ డివిజన్ల పరిధిలో వరద ముంపు ప్రాంతాలను ఆయన అధికారులు, కార్పొరేట్ బొబ్బ నవతారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లిలోని ప్రధానంగా దీప్తీశ్రీనగర్, ధరణినగర్ నాలాలను విస్తరించే పనులు చేపట్టడం జరిగిందన్నారు. వర్షాలతో పనులు ఆలస్యంగా జరిగిన త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాలాలు అక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టిన వాటిని తొలగించి నిర్వాసితులకు డబుల్ బెడ్ ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతోందన్నారు. గత పాలకులు చేసిన పాపాలతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటన్నింటిని సమీక్షించి తగిన చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందన, డీసీ వెంకన్న, ఇరిగేషన్ ఎస్ఈ శేఖర్‌రెడ్డి, ఈఈ వెంకటేశ్వర్‌రావు, డీఈలు మణీపాల్, శ్రీనివాస్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


దీప్తీశ్రీనగర్‌లో వరద ముంపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, డీసీ వెంకన్న తదితరులు

బీసీ సంఘం కూకట్‌పల్లి అధ్యక్షుడిగా శివశంకర్


నియామక పత్రాన్ని అందుకుంటున్న పుట్టా శివశంకర్

ఆల్విన్‌కాలనీ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా ఆల్విన్‌కాలనీకి చెందిను పుట్టా శివశంకర్ నియమితులయ్యారు. శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, తెలంగాణ బీసీ వెల్ఫేర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణలు పుట్టా శివశంకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

జయంతి వేడుకలు

మాదాపూర్ : మాదాపూర్‌లోని స్వాతి హై స్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూల మాలలు వేసి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవ సేవే-మాధవ సేవగా భావించి సేవలందిస్తున్న ఐదుగిరికి సేవారత్న అవార్డులను బహుకరించారు. జగన్మోహన్‌రావు, జవహారలక్ష్మి, గాయత్రికృష్ణారావు,వెంకటేశ్వర్లు, గుప్తా, ఝాన్సీ లకు సేవారత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవా సమితి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ డాక్టర్ రామన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఫణీకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున్ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్


విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేస్తున్న వైద్య సిబ్బంది

రాయదుర్గం: రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ నుంచి పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చెందిన వైద్య సిబ్బంది యామిని ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకే కాకుండా తల్లిదండ్రులకు వ్యాక్సినేషన్ ప్రాధాన్యతను వివరించారు. పాఠశా ల కరస్పాండెంట్ భరత్‌కుమార్, ప్రిన్సిపల్ సుందరి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఏకదంతుడి పూజలు ఒకవైపు.. 'ఎకో'దంతుడి విగ్రహాల పంపిణీ మరోవైపు.. నగరంలో ఎటుచూసినా చవితి సందడే కనిపించింది. 'గణపతి బప్పామోరియా' అంటూ నినాదాల హోరే వినిపించింది. భక్తిభావంతో యువత ఉరేగింపుల్లో నర్తించింది. 'బొజ్జగణపయ్యకు జై' కొట్టింది. ఆ చిత్రాల్నే పలువురు సభ్యులు వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.


తులసి నగర్‌లో పూజలు..


మూసాపేటలో... (యాదయ్య, మూసాపేట వాట్సప్ గ్రూప్)


ఆదిత్యానగర్‌లో..
(తూమురామారావు, ఆల్విన్ కాలనీ వాట్సప్ గ్రూప్)


రెయిన్ బో విస్టాలో.. (మధుసూదన్‌రెడ్డి, బాలాజీనగర్ వాట్సప్ గ్రూప్)


నిజాంపేటలో..


నిజాంపేట రోడ్: రిషి యూబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో..
(సత్యనారాయణ, హైదర్‌నగర్ వాట్సప్ గ్రూప్)


శివబస్తీలో చిన్నారుల పూజలు
(శివకుమార్, అల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



హనుమాన్ చౌక్ వద్ద గరికతో తయారు చేసిన గణపతి, వేరుశనగతో రూపొందించిన శివలింగం..
(యాదయ్య, మూసాపేట వాట్సప్ గ్రూప్)

ప్రమాదం తప్పింది...

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ వసంత్‌నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పెద్ద చెట్టు నేలకొరిగింది. ప్లాట్ నంబర్ 831 వద్ద ఈ సంఘటన జరిగింది. కొమ్మలన్నీ విద్యుత్ తీగలపై పడ్డాయి. వెంటనే సభ్యులందరం అప్రమత్తమయ్యాం. ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నాం.

– నాగేశ్వరరావు, వసంత్‌నగర్ సొసైటీ అధ్యక్షుడు
(కేపీహెచ్‌బీ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)



హరితహారం...



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ నవోదయా కాలనీ ప్రేమ్ సరోవర్ అపార్టుమెంట్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సిటీ చాప్టర్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ మెగా సిటీ అధ్యక్షుడు సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడు సత్యం శ్రీ రంగం, నరసింహారావు, లలిత్‌కుమార్, అనిల్ పాల్గొని మొక్కలు నాటారు.

– లలిత్‌కుమార్
(ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

సాక్షి
హైదరాబాద్
మల్కాజిగిరి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



సాక్షి మీ సేవలో...
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.
sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, , మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

న్యూస్ బాక్స్

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ నేతల డిమాండ్



మల్కాజిగిరి తహసీల్దార్ అష్ఫాక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

నేరేడ్‌మెట్: సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని మల్కాజిగిరి బీజేపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నేతలు మల్కాజిగిరి తహసీల్దార్ అష్ఫాక్ అహ్మద్‌కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని గత ప్రభుత్వాలను డిమాండ్ చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ ఎస్.శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు శ్రీను,ఆర్కే. శ్రీనివాస్, గోపు రమణారెడ్డి, డీఎన్. వెంకటేష్, భానుప్రకాష్, ఆనంద్, వెంకటేష్, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యనారాయణ గుప్తకు జీవన సాఫల్యం పురస్కారం ప్రదానం

మౌలాలి: ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు త్యాగరాయ గానసభలో ప్రముఖ మానవతవాది, సామాజికవేత్త కాచం సత్యనారాయణ గుప్తకు జీవన సాఫల్యం పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పాలపర్తి సంధ్యారాణి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషనర్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్ స్టార్–9 మహ్మద్ షాబుద్దీన్, ఏబూరి యాదగిరి పాల్గొనున్నట్టు తెలిపారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

యాప్రాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధి కౌకూర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంవత్సరం క్రితం నిధులు మంజూరయ్యాయని, అయినప్పటికీ పనులు ప్రారంభించడం లేదని స్థానిక బీజేపీ నాయకులు ఓంకార్, శ్రీనివాస్ గుప్తా, మల్లికార్జున్ తెలిపారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని కాలనీవాసులు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 18, 19వ పేజీల్లో

కుండపోత వర్షం

జలమయమైన కాలనీలు

- పరిస్థితి పునరావృతం



ఓల్డ్ అల్వాల్ శ్రీ బేకరి వద్ద చెరువును తలపిస్తున్న రోడ్డు



ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి



వెంకటేశ్వరనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో చేరిన వర్షంనీరు



షిరిడీనగర్‌లో మోకాలిలోతు నీటిలో పిల్లలను ఎత్తుకుని వెళుతున్న దృశ్యం



షిరిడీనగర్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న నాలా

అల్వాల్/మల్కాజిగిరి/నేరేడ్‌మెట్/గౌతంనగర్/యాప్రాల్: చినుకు పడింది. గత ఏడాది పరిస్థితి పునరావృతం అయింది. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ఇళ్లలోకి వరదనీరు చేరడంతో రాత్రంతా నీటిలోనే జాగారం చేయాల్సిన దుస్థితి నెలకొంది. రోడ్లు జలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అల్వాల్‌లోని భారతినగర్, రెడ్డి ఎన్‌క్లేవ్, శ్రీనివాస్‌నగర్, ఆనంద్‌రావునగర్ తదితర కాలనీలు వరద ముంపునకు గురయ్యాయి. శుక్రవారం రాత్రి మల్కాజిగిరి శాసన సభ్యులు చింతల కనకారెడ్డి, గ్రేటర్ కోఆప్షన్ సభ్యులు జ్యోతిగౌడ్, సీఐ శ్రీకాంత్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ అధికారులు ముంపు ప్రాంతాలను పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

నేరేడ్‌మెట్‌లో...

నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్లలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాలనీలు, బస్తీలు జలమయమయ్యాయి. పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగాయి. విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరగటంతో విద్యుత్ సరఫరాలో పలుమార్లు అంతరాయం ఏర్పడింది. దీన్‌దయాళ్‌నగర్, కాకతీయనగర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీటితో జనం ఇబ్బందులు పడ్డారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం పరుశురామ్‌రెడ్డి దీన్‌దయాళ్‌నగర్‌ను సందర్శించి పరిస్థితి తెలుసుకున్నారు.

మల్కాజిగిరిలో...

కుండపోత వర్షంతో మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని కాలనీలు జలమయమయ్యాయి. నాలాలు పొంగి పొర్లడంతో మురుగునీరు ఇళ్లలోకి చేరాయి. రహదారులు దెబ్బతిన్నాయి. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎస్పీనగర్, దుర్గానగర్ ప్రాంతాల్లో కొన్ని వీధుల్లో వర్షం నీరునిలిచింది.ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలో బండచెరువు దిగువన వున్న కాలనీలైన ఎన్‌ఎండీసీకాలనీ, షిరిడీనగర్ లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. గతేడాది ఇదే పరిస్థితి తలెత్తిందని స్థానిక ప్రజాప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకెళ్లితే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినా పరిస్థితి మారలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుండపోత వర్షంతో వినాయక మండప నిర్వాహకులు కూడా ఇబ్బందులకు గురయ్యారు. సత్యరాఘవేంద్రకాలనీ, సత్తిరెడ్డినగర్,వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లో కూడా వర్షంనీరు ఇళ్లలోకి,అపార్ట్‌మెంట్స్ సెల్లార్‌లోకి చేరింది.కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు కాలనీలను పరిశీలించారు. బీజేపీ నాయకుడు బాబూసింగ్ తన వంతు సహకారాన్ని అందించాడు.

గౌతంనగర్‌లో...

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాల్‌గూడలో వర్షం నీళ్లు ఇళ్లలోకి చేరడంతో జనం అవస్థలు పడ్డారు. రాజానగర్, రాజా శ్రీనివాస్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర కాలనీలలో ఓపెన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి పొర్లాయి. సాయినగర్ చౌరస్తా, గౌతంనగర్, దయానంద్‌నగర్, మల్లికార్జుననగర్, జ్యోతినగర్ తదితర ప్రాంతాలలోని రోడ్లపై వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

యాప్రాల్‌లో...

యాప్రాల్, భూపేష్‌నగర్, కింది బస్తీ, శాంతినగర్ తదితర ప్రాంతాలలో వర్షం ధాటికి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా మంత్రులు, ఉన్నతాధికారులు గతంలోనూ సంఘటన స్థలలను పరిశీలించి హామీలిచ్చారు కానీ అవి అమలుకు నోచుకోలేదని వాపోయారు.

మల్కాజిగిరి రెవెన్యూ డివిజన్‌లో భారీ వర్షం

బాలానగర్, కూకట్‌పల్లిలో 162.4 ఎంఎం వర్షపాతం

మల్కాజిగిరి రెవెన్యూ డివిజన్‌లో భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి 8గంటలకు మొదలైన వర్షం ఏకధాటిగా అర్ధరాత్రి వరకు కురిసింది. బాలానగర్, కూకట్‌పల్లిలో అత్యధికంగా 162.4 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. మల్కాజిగిరిలో 102, అల్వాల్‌లో 102, డివిజన్ వ్యాప్తంగా 132.6 మి.మీ. సగటు వర్షపాతం నమోదైందని అధికారులు చెప్పారు.



చవితి ఉత్సవాలకు గట్టి బందోబస్తు

- భూపాలపల్లి జిల్లా నుంచి ప్రత్యేక బలగాలు
- నాలుగు పికెట్‌లు..సెక్టార్‌కు ఒక ఎస్ఐ నియామకం
- 178 మండపాలకు అనుమతులు
- నేరేడ్‌మెట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్‌చందర్

నేరేడ్‌మెట్: వినాయక చవితి ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు నేరేడ్‌మెట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ చందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది 225 వినాయకు విగ్రహాలకు అనుమతులిచ్చామని, ఈసారి ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 178 మండపాలకు అనుమతులు తీసుకున్నట్టు తెలిపారు. వినాయకనగర్, నేరేడ్‌మెట్ చౌరస్తాలతోపాటు సఫిల్‌గూడ ట్యాంక్‌బండ్, ఓల్డ్ సఫిల్‌గూడ తదితర ప్రాంతాల్లో పోలీసు పికెట్లను ఏర్పాటు చేశామన్నారు. డిఫెన్స్ కాలనీ, ఆర్‌కే.


సీఐ జగదీష్‌చందర్

పురం, మినీ ట్యాంక్‌బండ్, వినాయకనగర్ సెక్టార్లకు ఒక్కొక్కరి చొప్పున సబ్ ఇన్‌స్పెక్టర్లను నియమించినట్టు ఆయన చెప్పారు. బందోబస్తు కోసం భూపాలపల్లి జిల్లా నుంచి ప్రత్యేక బలగాలు వచ్చాయన్నారు. మండపాల వద్ద రాత్రి 10గంటల వరకు పూజలు నిర్వహించి, లౌడ్‌స్పీకర్లను నిలిపివేయాలని కోరారు. మండపాల వద్ద బాణసంచా కాల్చొద్దని, సినిమా పాటలు పెట్టొద్దని నిర్వాహకులకు సీఐ సూచించారు. పండుగ మూడోరోజు నుంచి నిమజ్జనం జరిగే మినీట్యాంక్ బండ్ వద్ద ఇద్దరు ఎస్‌ఐల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అల్వాల్ డిప్యూటి కమిషనర్ నళినీ పద్మావతి


కాలనీలో పర్యటిస్తున్న డీసీ

యాప్రాల్: వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అల్వాల్ డిప్యూటి కమిషనర్ నళినీ పద్మావతి అన్నారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను శనివారం సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం కౌకూర్ తదితర ప్రాంతాలలో ఆమె పర్యటించి చెరువులు, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి అసెంబ్లీ ఇంచార్జి బక్క నాగరాజు, నాయకులు మల్లికార్జున్, డీఈ ప్రసాద్, ఏఈ విజయందర్‌రెడ్డి, శ్రీనువాస్, రాజు, సన్నీ, హరిబాబు, అంజయ్య, సునీత, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

పహాడీ హనుమాన్ ఆలయంలో అన్నదానం

అడ్డగుట్ట: తుకారాంగేట్‌లోని పహాడీ హనుమాన్ దేవాలయంలో శనివారం దేవాలయ అభివృద్ధి, పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క మధు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సీతారాములకు పోసిన ఒడి బియ్యంతో అన్నదానం ఏర్పాటు చేశారు. అదే విధంగా స్థానిక మహిళలందరికి పసుపు, కుంకుమ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ విజయకుమారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శంకరమఠంలో వైభవంగా గణపతి హోమం

1108 వెండి పాత్రల్లో పూజాద్రవ్యాలు

యాప్రాల్: సైనిక్‌పురి శంకరమఠంలో వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం, శనివారాల్లో అత్యంత వైభంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.00గంటల నుంచి రాత్రి 9.00గంటల వరకు గణపతి హోమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాధునికి ప్రత్యేక అలంకరణ, ఉదయం 5.00గంటలకు 108 కలశాలతో అష్టోత్తర మూలికా విశేష ద్రవ్యాభిషేకం, 1108 వెండి పళ్లాల్లో ఉంచిన పూజా ద్రవ్యాలతో దుర్వాయుగ్మ సహస్ర నామ పూజ, పత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. రెండోరోజు శనివారం


108 కలశాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

చందన గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు జరిగే పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మాధికారి పండరినాథ్ కోరారు.

చెత్త లారీలో విగ్రహాల తరలింపు శోచనీయం

అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకుల నిరసన

అల్వాల్: పవిత్రంగా పూజించే విగ్రహాలను చెత్త లారీలలో తరలించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బీజేపీ నాయకులు విమర్శించారు. వినాయక చవితి సందర్భంగా జీహెచ్ఎంసీ పంపిణీ చేసిన మట్టి విగ్రహాలను జోనల్ కార్యాలయం నుండి అల్వాల్ సర్కిల్ కార్యాలయంకు చెత్త డంపింగ్ లారీలో తరలించారని దీన్నిబట్టి వినాయక చవితి పండగపై జీహెచ్ఎంసీ అధికారుల చిత్త శుద్ధి వెల్లడైందన్నారు. ఈ సంఘటన పై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజసింహారెడ్డి, అనిల్‌రాజ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జీహెచ్ఎంసీ అల్వాల్


అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సర్కిల్ ఏఎంహెచ్ఓ నిర్మలను వివరణ కోరగా లారీని శుభ్రం చేసి విగ్రహాలను తీసుకొచ్చామని ఇందులో ఎలాంటి దురభిప్రాయానికి తావులేదన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

నేరేడ్‌మెట్: ఉరి వేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడిందని నేరేడ్‌మెట్ సబ్ ఇన్‌స్పెక్టర్ పుల్లం నాగరాజు పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు...నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలోని సమతానగర్‌లో మేస్త్రీ కృష్ణ కుటుంబంతో జీవిస్తున్నాడు. ఇతని కూతురు స్రవంతి(23)కి కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేదు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తన గదిలో నైలాన్ తాడుతో ఉరివేసుకొంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

విద్యార్థులకు టీకాలు


విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్‌లోని జేజేనగర్‌లోని సెయింట్ జాన్సన్ హైస్కూల్‌లో శనివారం తట్టు, రుబెల్లా ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మన్‌మోహన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

ఓల్డ్ బోయిన్‌పల్లి: హస్మత్‌పేట చెరువుకట్టపై వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తికావొస్తున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా అల్వాల్ పోలీసులు గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ చెరువులో నిమజ్జనానికి ప్రస్తుతం భారీ క్రేన్‌ను ఏర్పాటు చేశారు. అలాగే చెరువు పరిసర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా మూడు 500 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను, 125 కేవీ జనరేటర్‌ను బోయిన్‌పల్లి టీఎస్ఎస్‌పీడీసీఎల్ అధికారులు ఏర్పాటు చేశారు. జలమండలి అధికారులు నిమజ్జనానికి వచ్చే ప్రజలకు వాటర్ ప్యాకెట్ల ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసు


హస్మత్‌పేట్ చెరువుకట్టపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

కుంటున్నారు.

అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బందోబస్తు..

హస్మత్‌పేట చెరువులో ప్రతి సంవత్సరం వెయ్యికి పైగా విగ్రహాల నిమజ్జనం జరుగుతుంది. నిమజ్జనాన్ని చూడటానికి వచ్చే ప్రజలకు కోసం బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తు చెరువులో పడ్డవారిని కాపాడటానికి గజ ఈతగాళ్లను, లేక్‌వ్యూ పోలీసులను ఏర్పాటు చేస్తున్నట్లు అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. చెరువు కట్టపై ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇద్దరు ఎస్సైలు, పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో అదనపు బలగాలు వస్తాయని తెలిపారు. చెరువుకట్టపై వన్‌వే ఉంటుందని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా కట్టపై ఏర్పాటు చేస్తున్న పోలీసు కంట్రోల్ రూంలో తెలియపర్చాలని కోరారు. ఆదివారం నుంచి విగ్రహాల నిమజ్జనం మొదలవుతుందని తెలిపారు.



లోతుకుంట విజయవినాయక ఆలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధుల పూజలు



ఫాదర్ బాలయ్య నగర్‌లో...



యాదవనగర్‌లో వినాయక మండపం వద్ద భక్తులు

గణపతికి విశేష పూజలు

మల్కాజిగిరి: ఎటుచూసినా పార్వతీ తనయుడి నామస్మరణే...దిక్కులు పిక్కటిల్లేలా జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తజనం జయజయ ధ్వనులు పలుకుతుండగా...విద్యుత్ కాంతుల నడుమ ధగ ధగ మెరిసిపోతోన్న మండపాల్లో గణనాధుడు కొలువుదీరాడు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రథమ పూజాధీశుడికి ఘన స్వాగతం పలికారు. వాడవాడలా...వీధి వీధినా గణేష్ ఉత్సవ శోభ సంతరించుకుంది. గల్లీ గల్లీలో దర్శనమిస్తోన్న లంబోదరుడి సేవలో పునీతుల వుతూ భక్తులు ఆధ్యాత్మిక తలో మునిగితేలుతున్నారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్ల అసోసియేషన్లు ప్రత్యేకంగా మండపాలను అలంకరించి బొజ్జ గణపయ్యకు విశేష పూజలు నిర్వహించారు. విభిన్న రూపాల్లో గణేశుడు మండపాల్లో దర్శనమిస్తున్నాడు.



దీన్‌దయాళ్‌నగర్‌లో... మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ దంపతుల పూజలు



గౌతమ్‌నగర్‌లో...



ఉప్పరిగూడ వినాయక ఆలయంవద్ద... పూజలో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్



గోపాల్‌నగర్ వరసిద్ధి వినాయక ఆలయంలో....



గాంధీ పార్కులో... అమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన భారీ పగడీ గణపతి



నేరేడ్‌మెట్‌లో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీదేవి



ఓల్డ్ అల్వాల్ వాసవినగర్‌లో...



సుభాష్‌నగర్‌లో... కార్పొరేటర్ దంపతులు



హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పేపర్ గణపతి



తుకారాంగేటు హనుమాన్ ఆలయంలో... పసుపు కుంకుమ ఇస్తున్న మహిళ



తార్నాక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

సాక్షి మేడ్చల్

హైదరాబాద్

ఆదివారం I ఆగస్టు I 27 I 2017



సాక్షి మీ సేవలో... మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206

న్యూస్ బాక్స్

చీటింగ్ కేసులో వ్యక్తి అరెస్ట్

కీసర: చీర్యాల గ్రామానికి చెందిన దాడి ధర్మేదర్‌రెడ్డిని చీటింగ్ కేసు కింద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని కీసర సీఐ సురేందర్‌గౌడ్ తెలిపారు. చీర్యాల గ్రామంలోని సర్వే నంబర్.184,185లో గల లేఔట్లులో గతంలో లీలాశాస్త్రి 42 నంబర్ గల 267 గజాల స్థలాన్ని కొనుగోలు చేసుకుంది. కానీ ధర్మేందర్ రెడ్డి ఆ ప్లాటును మరో మహిళాతో పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇతరులకు విక్రయించాడన్నారు. ఇది గుర్తించిన ఆమె కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ధర్మేందర్‌రెడ్డిని అరెస్టు చేసి అరెస్టు చేశారు. గతంలో కుడా అతనిపై మూడు చీటింగ్ కేసులున్నాయని సీఐ తెలిపారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కీసర: పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో 2017–18 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి జి.శశిధర్ తెలిపారు. తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠంలో (టీఓఎస్ఎస్) ప్రవేశాలకు సెప్టెంబర్ 4వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పదో తరగతి ప్రవేశానికి 14 ఏళ్లు, ఇంటర్మీడియేట్‌లో ప్రవేశానికి 15 ఏళ్లు ఉన్న వారు అర్హులన్నారు. వివరాలకు ఫోన్. 9573 006840.

విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్



టవర్‌ఎక్కి హల్‌చల్ సృష్టించిన సంజీవ్ శంకర్

ఘట్‌కేసర్: విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం మహారాష్ట్రలోని పెర్బనీ జిల్లా, పాలెం తాలుకా, పెండు గ్రామానికి చెందిన సంజీవశంకర్ 15 రోజుల క్రితం మండలంలోని అన్నోజిగూడలో ఉంటున్న తనసోదరుడు గోవింద్ ఇంటికి వచ్చాడు. శుక్రవారం ఉదయం సమీపంలోని యంనంపేట్ క్రషింగ్ మిషన్ వద్ద ఉన్న 220 కేవీ విద్యుత్ లైన్‌కు చెందిన టవర్ ఎక్కాడు. స్థానికులు 100 నంబర్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ విద్యుత్ అధికారులతో మాట్లాడి సరఫరాను నిలిపి వేయించారు. టవర్‌పై నుంచి అతన్ని కిందికి దించారు. మానసిక స్థితి సరిగ్గా లేదని అందుకే టవర్ ఎక్కాడని అతని సోదరుడు గోవింద్ పోలీసులకు తెలిపాడు.

మరిన్ని జోన్ వార్తలు 18, 19, 22 పేజీల్లో

జలమయం





నీట మునిగిన ఎస్సీనగర్‌కాలనీ

కీసర: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాగారం గ్రామంలోని పలు కాలనీలు నీట మునిగాయి. నాగారం అన్నరాయిని చెరువు, దాయరకుంట సమీపంలో గల ఎస్సీనగర్ కాలనీ రోడ్డు నెం.1, 3, విష్ణుపూరికాలనీ, భాగ్యనగర్ కాలనీ, సిద్ధార్థనగర్ కాలనీలు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ఇళ్లలోకి వరదనీరు చేరడంతో నిత్యవసరాలు పూర్తిగా తడిచిపోయాయి. మిషన్ కాకతీయ పథకం క్రింద అన్నరాయిని చెరువును బాగుచేసేందుకు రూ.80లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పూర్తి స్థాయిలో చెరువు పనులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. చెరువులో గుర్రపు డెక్కాకు తొలగించి, పూడికతీత పనులు చేపట్టి, అలుగువద్ద వరద నీరు సాఫీగా పోయే విధంగా కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఒక్కసారి వర్షంపడితే పరిస్థితి ఇలా తయారైందంటే ముమ్ముందు సమస్య ఏ విధంగా ఉంటుందోనని స్థానికులు ఆందోళన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకవర్గాలు స్పందించి నాగారం, దమ్మాయిగూడా గ్రామాల్లో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అలుగు పారుతున్న నాగారం అన్నరాయిని చెరువు



పేరుకుపోయిన గుర్రపుడెక్క

కూలిన ఇల్లుకు నష్టపరిహారం అందజేస్తాం



ధ్వంసమైన ఇల్లును పరిశీలిస్తున్న శామీర్‌పేట్ తహసీల్దార్

శామీర్‌పేట్: మండల పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ఇళ్లు కూలిపోయాయి. జగన్‌గూడ గ్రామానికి చెందిన కటికెల రాజయ్య ఇల్లు పూర్తిగా ధ్వంసం కాగా, ర్యాకల యాదగిరి ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు శనివారం సాయంత్రం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం ఇచ్చేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ సందీప్‌కుమార్‌రెడ్డి, వీఆర్వో సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీ టీం



మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ అరుణ్‌కుమార్

శామీర్‌పేట్: మహిళల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని షీ టీం బాలానగర్ జోన్ సైబరాబాద్ ఏఎస్ఐ అరుణ్‌కుమార్ అన్నారు. శామీర్‌పేట్ మండల కేంద్రంలోని కేఎల్లార్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ అరుణ్‌కుమార్ బస్టాండ్‌లలో, మార్కెట్ ప్రాంతాలను నుంచి ఒంటరిగా వస్తున్న మహిళల పట్ల ఎవరైన ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే వెంటనే 100 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సాయంత్రం వేళల్లో ఒంటరిగా బస్టాండ్‌లలో ఉంటే వెంటనే షీ టీంకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీ సతీష్‌కుమార్, బాలమణి, పీసీ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.



గురువులకు జ్ఞాపికలు అందజేస్తున్న శ్రీగాయత్రీ పీఠాధిపతి

వైభవంగా రుషిపంచమి వేడుకలు

ఘట్‌కేసర్: మండలంలోని అన్నోజిగూడలోని శ్రీగాయత్రీ పీఠంలో శనివారం రుషి పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులకు పాదపూజ చేసి సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రీ పీఠాధిపతి శ్రీ గాయత్రీ తత్వనందరుషి మాట్లాడుతూ.. గురువుల యొక్క ప్రాశస్తాన్ని వివరించి వారిని సదా గౌరవించాలన్నారు. ఈ వేడుకలో కార్తీక్, దేవాలయ బోర్డు సభ్యులు బోయపల్లి కొండల్‌రెడ్డి, సిద్దిరాములు గుప్త, వెంకటరావు, మోహన్‌రావు, నరసింహరావు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

శామీర్‌పేట్: మండలం బొమ్మరాశిపేట్ గ్రామ పంచాయతీ వద్ద శనివారం గ్రామ సర్పంచ్ కందుల వాణి గ్రామస్తులకు వివిధ రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో కనీసం 6 మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రమ్మ, వార్డుసభ్యులు వెంకటమ్మ, నాగభూషనం, లక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు


వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో జిల్లా నాయకులు

జవహర్‌నగర్: వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం పార్టీ జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల డానియేల్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కీసర మండల అధ్యక్షుడు ఉద్దెమర్రి సోమన్న, జిల్లా నాయకులు పి.ప్రవీణ్‌కుమార్, వేమూరి వెంగల్, గాదరి రాజయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్‌రూరల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ సర్పంచ్ ప్రమీలారెడ్డి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ ప్రేమలతతో కలిసి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలి

శామీర్‌పేట్: మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాక్సిన్ టీకాల కార్యక్రమాన్ని శనివారం అలియాబాద్ జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రామ సర్పంచ్ గాదె గౌరికుమారి ప్రారంభించారు. పిల్లలకు ఎంఆర్ టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, ఏఎన్‌ఎం, ట్రైనీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

జవహర్‌నగర్: జవహర్‌నగర్‌లోని చెన్నాపురం ప్రధాన రోడ్డులో శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేద్కర్‌నగర్‌కు చెందిన రాజు(25), శ్రీకాంత్(26)లు శనివారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై బాలాజీనగర్‌కు వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు.

నాపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారు

కీసర: మహిళా వార్డు సభ్యురాలిని కించ పరిచే విధంగా మాట్లాడలేదని నాగారం గ్రామ పంచాయతీ 3వ వార్డు సభ్యుడు కౌకుట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తనపై కొందరు కావాలని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇంటి నిర్మాణ దారులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు ఇలా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

1104 కార్మిక సంఘానికి మద్దతు తెలపండి

జవహర్‌నగర్: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారంలో 1104 యూనియన్ ముందుంటుందని సెప్టెంబర్ 8న నిర్వహించే ఎన్నికల్లో మద్దతు తెలపాలని 1104 సైనిక్‌పురి డివిజన్ కార్యదర్శి బి.శ్రీనివాస్‌నాయక్ కోరారు. తెలంగాణలో విద్యుత్ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఈ యూనియన్‌(టవర్ గుర్తు) కార్మికులంతా ఓటు వేసి గెలిపించాలన్నారు.

అంటువ్యాధుల నివారణ 'సెల్' ఏర్పాటు

కీసరటౌన్: జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని, అంటు రోగాలు ప్రబలకుండా అలాగే సీజనల్ రోగాల నివారణకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. ఇందు కోసం ర్యాపిడ్ యాక్షన్ టీమ్‌ను ఏర్పాటు చేసింది. కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో 'కంట్రోల్‌రూం'ను ఏర్పాటుచేసింది. ఈనెల 26 నుంచే ఈ టీమ్ పని చేయటం ప్రారంభించింది. ఇది 29వ తేదీ వరకు ఇది కొనసాగుతుంది. ఫిర్యాదు దారులు 27వ తేదీ ఉదయం 9866676396, మధ్యాహ్నం 9492755840, రాత్రి 9440028951లకు ఫోన్ చేయవచ్చు.

రద్దు చేసిన పట్టాలను పునరుద్ధరించాలి

కీసరటౌన్: జిల్లాలోని కీసర మండలం రాంపల్లి దాయర గ్రామపంచాయతీ సర్వే నంబర్: 618, 455లో గతంలో పేదలకు ఇచ్చిన పట్టాలను పునరుద్ధరించాలని ఆ గ్రామ సర్పంచ్ గంగి మల్లేశ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలు అనేక మంది జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

మదర్ థెరిసాకు ఘన నివాళి


జ్ఞానాపూర్‌లో మదర్ థెరిసా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

మేడ్చల్: భారతరత్న మదర్ థెరిసా జయంతిని గౌడవెల్లి గ్రామ అనుబంధ గ్రామాలైన బాసిరేగడి, జ్ఞానాపూర్‌లలో గ్రామస్తులు, నాయకులు శనివారం ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఫాదర్ ఆంథోని, గ్రామస్తులు జాన్, జశ్వంతమ్మ, మత్తార్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మేడ్చల్ పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభి షేకం


నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఓబీసీ మోర్చ నాయకులు

ఘట్‌కేసర్ టౌన్: భారత పార్లమెంటు, రాజ్యసభలో ఓబీసీ కమిషన్ ఏర్పాటుకు చట్టబద్ధత కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఘట్‌కేసర్ మండల ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరుణాకర్, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కునాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కంభం లక్ష్మారెడ్డి, ఎదుగని శ్రీరాములు, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామోజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అచ్చిని నర్సిహ, బాల్‌రాజ్, పాండు, బుచ్చయ్య, చంద్రశేఖర్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మా భూములు మాకు దక్కాలి

శామీర్‌పేట్: తాతల కాలం నుంచి సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న మా భూములు మాకు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలి తూంకుంట రైతులు ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ అధికారులు తూంకుంట పరిధిలోని సర్వే నంబర్ 132/1,132/2 లో గల భూములు ప్రభుత్వానికి చెందినవిగా ఈనెల23న వ్యవసాయపొలానికి ఉన్న కంచెతో పాటు బోరు మోటార్లు తీసుకెళ్లిన విషయం విదితమే. కాగ శనివారం తూంకుంట ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు దళితులు పెద్ద ఎత్తున్న శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ భూమి తమకు దక్కేలా చూడాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, వినోద్, శ్రీరాములు, అశోక్, పెంటయ్య, రమేష్, మహేశ్, క్రిష్ణ సాయిలు, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనకు పోరాడుదాం

కలెక్టరేట్‌లో, టీఎన్జీవో ఆఫీస్‌లో 'పోస్టర్ ఆవిష్కరణ'



ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎన్జీవో నాయకులు

కీసరటౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల 28వ తేదీ నుంచి చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ రావూఫ్ పిలుపునిచ్చారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని టీఎన్జీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకు తీరని నష్టం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈఏ రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ 'జాక్టో' ఆవిర్భావం..

మేడ్చల్ జిల్లాలో శనివారం ఉపాధ్యయ సంఘాల ఐక్యవేదిక (జాక్టో) ఆవిర్భవించింది. దీనికి ఎస్టీయూ నుంచి ఎం.రామలింగారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, టీపీఆర్టీయూ నుంచి సిద్ది రాములు, ఐలయ్యలు, ఎస్‌ఎల్‌టీఏ నుంచి చంద్రమోహన్, బాలరాజు, టీఎస్టీయూ నుంచి యాదయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించున్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ఈనెల 28వ తేదీన జాక్టో ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులంతా నిరసన తెలియజేయాలని స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది.

ఇద్దరు పిల్లలతో సహ తల్లి అదృశ్యం


ప్రియాంక

ఘట్‌కేసర్: ఇద్దరు పిల్లలతో సహ తల్లి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అన్నోజిగూడలోని బుక్కరవి, వర్ధన్నపేట్‌కు చెందిన ప్రియాంకకు 2008లో వివాహం జరిగింది. వారికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. తరుచూ భార్య భర్తల మధ్య గొడవలు జరిగేవి. శుక్రవారం రాత్రి ప్రియాంక తన ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మండపాల వద్ద విద్యుత్ అంతరాయం తలెత్తనీయం

జవహర్‌నగర్: వినాయక మండపాల వద్ద విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే అధికారులకు సంప్రదించాలని బాలాజీనగర్ విద్యుత్ లైన్‌మెన్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగినా, ప్రమాదం జరిగినా వెంటనే 8333924865, 9063602015లలో సంప్రదించాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మేడ్చల్: పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పారిశ్రామిక వాడలోని క్రైస్ట్ ఫర్నీచర్ కంపెనీ ప్రహరీ గోడ పక్కన పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి గొంతుపై గాయాలున్నాయని పోలీసులు తెలిపారు. మృతుడి చేతులపై లవ్ సింబల్స్ ఉన్నాయన్నారు. చేతిపై ఆఖ అనే అక్షరాలు ఉన్నాయని తెలిపారు. మృతదేహాన్ని మేడ్చల్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

చోరీ

ఘట్‌కేసర్: యంనంపేట్‌లోని సాయితేజ కాలనీలో పోలగోని నాగరాజు దంపతులు నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం భార్య నగరంలో అత్తాపూర్‌లో ఉండే తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. నాగరాజు సాయంత్రం ఇంటికి వచ్చే చూసే సరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో అల్మారాలో ఉన్న 11 తులాల బంగారు నగలు, రూ.1,44,000 కనిపించలేదు. దీంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


దేవరయాంజాల్‌లో...గణనాథుడి పూజలో ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్


అలియాబాద్‌లో...


నాగారం ఈస్ట్ గాంధీనగర్‌కాలనీలో....

గణపతి బప్పా మోరియా

మేడ్చల్ జోన్ పరిధిలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా మండప నిర్వాహకులు, ప్రజలు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. చవితి మొదటి రోజు కావడంతో ప్రజలు తమ కుటుంబాలతో వినాయకుడిని పూజించారు. ఏ గల్లీ చేసినా గణేశ్ మండపాలతో నిండిపోయాయి. జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ లంభోధరుడి నామస్మరణతో గల్లీ గల్లీ మారుమోగాయి. మండపాలను నిర్వాహకులు ఆకట్టుకునేలా అలంకరించారు. మండల పరిసర ప్రాంతాలన్నీ భక్తి పాటలతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు పలు ప్రాంతాల్లో వినాయకుడిని దర్శించుకున్నారు.

– శామీర్‌పేట్/కీసర/మేడ్చల్/ఘట్‌కేసర్ టౌన్/మేడ్చల్‌రూరల్/ఘట్‌కేసర్/జవహర్‌నగర్


ఘట్‌కేసర్‌టౌన్‌లోని శివాస్ హాస్టల్ మండపం ఎంపీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు


కండ్లకోయ పూజల్లో పోలీసులు, నాయకులు


పూడూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో...


చీర్యాల ఆలయం వద్ద వినాయక మండపంలో భక్తులు


కింది బస్తీలో...


సూర్య యూత్ అసోసియేషన్ పూజలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బాలాజీనగర్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ దృశ్యం


మేడ్చల్‌లో...


ఘట్‌కేసర్‌టౌన్‌లోని


ఘట్‌కేసర్‌టౌన్‌లోని పాయినగర్‌లో....


జీడిమెట్ల గ్రామంలో నెలకొల్పిన గణేష్ విగ్రహం


నాచారం ఫైర్‌విక్టమ్స్ కాలనీలో....


సంస్కృతిటౌన్‌షిప్‌లో.. ఎఫ్ఎఫ్‌సీఏ వ్యవస్థాపకురాలు


ఘట్‌కేసర్‌టౌన్‌లో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే తదితరులు


కార్పొరేటర్ పద్మ ప్రతాప్‌గౌడ్ ప్రత్యేక పూజలు

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

హెచ్‌పీఎస్ జట్టుకు టైటిల్

క్రికెట్ టోర్నమెంట్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రీజియన్ ఐసీఎస్ఈ–ఐఎస్‌సీ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) బేగంపేట్ జట్టు సత్తా చాటింది. మీట్‌లో భాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి టైటిల్‌ను సాధించింది. శనివారం జరిగిన ఫైనల్లో గీతాంజలి స్కూల్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతాంజలి స్కూల్ 62 పరుగులకు ఆలౌటైంది. అర్జున్ (21) ఒక్కడే రాణించాడు. ప్రత్యర్థి బౌలర్లలో అనిరుధ్ 3 వికెట్లు పడగొట్టగా, అజీమ్, శార్దుల్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం ఆతిథ్య హెచ్‌పీఎస్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 63 పరుగులు చేసింది. అజీమ్ (27) ఆకట్టుకున్నాడు. అంతకు ముందు జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో గీతాంజలి 12 పరుగుల తేడాతో జాన్సన్ గ్రామర్ స్కూల్‌పై, హెచ్‌పీఎస్ 80 పరుగుల తేడాతో సుజాత స్కూల్‌పై గెలుపొందింది.


హెచ్‌పీఎస్ బేగంపేట్ క్రికెట్ జట్టుతో స్కూల్ యాజమాన్యం

వాలీబాల్‌లోనూ శుభారంభం

ఐసీఎస్ఈ–ఐఎస్‌సీ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ వాలీబాల్ ఈవెంట్‌లోనూ హెచ్‌పీఎస్ జట్టు శుభారంభం చేసింది. నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ వేదికగా జరుగుతోన్న ఈ టోర్నీ సీనియర్ బాలుర విభాగంలో హెచ్‌పీఎస్ 15–8, 15–5తో షేర్‌వుడ్ పబ్లిక్ స్కూల్‌పై గెలిచి శుభారంభం చేసింది. ఇతర మ్యాచ్‌ల్లో ఎస్‌డీపీఏ సెకండరీ స్కూల్ 15–11, 15–8తో ఫ్యూచర్‌కిడ్స్‌పై, హెరిటేజ్ వ్యాలీ 12–15, 14–4, 15–8తో సెయింట్ జోసెఫ్ కింగ్ కోఠిపై, సుజాత పబ్లిక్ స్కూల్ 15–4, 15–2తో జాన్సన్ గ్రామర్ స్కూల్‌పై గెలుపొందాయి.

జూనియర్ బాలుర లీగ్ మ్యాచ్‌ల ఫలితాలు

హెచ్‌పీఎస్ కడప 15–11, 15–5తో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌పై, షేర్‌వుడ్ 15–5, 15–11తో ఇంటర్నేషనల్ స్కూల్‌పై, ఇండియన్ బ్లోసమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ 15–11, 15–5తో జాన్సన్ గ్రామర్ స్కూల్‌పై, సెయింట్ జోసెఫ్ హబ్సిగూడ 15–7, 15–9తో సెయింట్ మేరీస్‌పై, సుజాత పబ్లిక్ స్కూల్ 15–12, 15–11తో అభ్యాస స్కూల్‌పై, సెయింట్ జోసెఫ్ మలక్‌పేట్ 15–3, 15–5తో సెయింట్ జోసెఫ్ కింగ్‌కోఠిపై, సెయింట్‌ఆన్స్ 15–13, 15–13తో ఫ్యూచర్‌కిడ్స్ జట్లపై గెలిచి ముందంజ వేశాయి.

క్రీడాపోటీల్లో రాణించిన కీసర విద్యార్థులు

కీసర: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడా ప్రభుత్వ పాఠశాల్లో నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీల్లో కీసర మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. కబడ్డీ అండర్–14 బాలికల విభాగంలో ప్రథమ, అండర్–17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం, అండర్–14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, వాలీబాల్ అండర్14, 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో కీసర ప్రభుత్వ పాఠశాలకు చెందిన జట్లు నిలిచాయి. ఇక దమ్మాయిగూడా ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖోఖో విభాగంలో జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొందడంపై పాఠశాల ప్రిన్సిపల్ జానీరెడ్డి శనివారం క్రీడాకారులను అభినందించారు.



కీసర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీఓ

జవహర్‌నగర్: ఆర్డీఓ హన్మంత్ రెడ్డి శనివారం కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌తో కలిసి జవహర్‌నగర్‌లోని పాపయ్యనగర్, అంబేద్కర్‌నగర్‌లోని దొండతోట ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట మునిగే కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వర్షం నీరు కింది ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, వీఆర్‌ఓ స్వాతిలతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


పాపయ్యనగర్‌లో నీట మునిగిన ఇళ్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

త్రోబాల్ క్రీడాకారులకు అభినందన

బంజారాహిల్స్: దేశానికి పతకం అందించడమే లక్ష్యంగా క్రీడాకారులు సత్తా చాటాలని రాష్ట్ర త్రోబాల్ సంఘం అధ్యక్షుడు ఖాజీ నజీముద్దీన్ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో త్రోబాల్ సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారుల అభినందన సభ జరిగింది. మలేసియాలోని కౌలాలంపూర్‌లో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు జరిగే ఆసియన్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరపున పాల్గొననున్న క్రీడాకారుల కోసం ఈ సభను నిర్వహించారు. హైదరాబాద్ నుంచి 28 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఇది రాష్ట్రానికే గర్వకారణం అని ఖాజీ నజీముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రోబాల్ సంఘం కార్యదర్శి జగన్, కోశాధికారి వెంకట్, ఉపాధ్యక్షుడు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న తెలంగాణ త్రోబాల్ సంఘం అధ్యక్షుడు ఖాజీ నజీముద్దీన్

విమోచన దినం అధికారికంగా నిర్వహించాలని వినతి

కీసర: తెలంగాణ విమోచన దినం(సెప్టెంబర్ 17)ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు మునిగంటి సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల అధ్యక్షుడు ఏనుగురాజిరెడ్డి, కార్యకర్తలతో కలిసి కీసర తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. నల్లవెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, బాలకృష్ణ, మహేందర్‌యాదవ్, కిషన్‌సింగ్, దుర్గేశ్ సత్తిరెడ్డి, ప్రవీన్, శ్రీశైలం, వెంకటేశ్ పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

రూమ్ టు రీడ్ గ్రంథాలయం ఏర్పాటు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ గ్రంథాలయాన్ని మండల విద్యాధికారి నర్సింహరెడ్డి, ఎంపీటీసీ మేకల నర్సింగ్‌రావ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యతో పాటు ఇతర విజ్ఞానాన్ని అందించేందుకు అవసరమైన పుస్తకాలను ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యుడు రాంపల్లి జగదీష్‌గౌడ్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు రాములు, ప్రధానోపాధ్యాయుడు ఉమ్లా నాయక్, సంస్థ సభ్యురాలు పద్మశ్రీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతన గ్రంథాలయంలో విద్యార్థులు, ఎంఈఓ నర్సింహరెడ్డి

సాక్షి కుత్బుల్లాపూర్
హైదరాబాద్
ఆదివారం । ఆగస్టు । 27 । 2017



సాక్షి మీ సేవలో...
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.
sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158 దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

న్యూస్ బాక్స్

మాణిక్యనగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కిరణ్



కిరణ్‌కుమార్

సూరారం: చింతల్ మాణిక్యనగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్ ఎన్నిక య్యారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ముఖ్య సలహాదారులుగా కె.ఎం.పాండు, ఉపాధ్యక్షుడిగా ఎం.ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్‌పాషా, కోశాధికారిగా కిరణ్, సంయుక్త కార్యదర్శులుగా ప్రసాద్, అంజయ్య, కార్య నిర్వాహక కార్యదర్శులుగా రాజేష్, హమీద్, కార్యవర్గ సభ్యులుగా నాయుడు, రమేష్, లక్ష్మణ్, మధులను ఎన్నుకున్నారు. అదే విధంగా ఆలయ కమిటీ సభ్యులుగా నాగార్జునగౌడ్, నారాయణరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. కమ్యూనిటీ హాలు కమిటీ సభ్యులుగా మహేశ్, శ్రీనివాస్‌చారి, భద్రయ్యను ఎన్నుకున్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన చిన్నారి



కారుణ్య

సుభాష్‌నగర్: తప్పిపోయిన చిన్నారిని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈసంఘటన సూరారం పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు.. గండిమైసమ్మలో ఉండే సాంబశివరావు, లక్ష్మిల కుమార్తె కారుణ్య (4) సూరారంలోని ఎం.బి. గ్రామర్ హైస్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతోంది. శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ గేటు వద్ద బాలిక రోదిస్తూ కనిపించింది. దీంతో సిబ్బంది జోసెఫ్, సీఐ అశోక్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. సీఐ బాలికను వివరాలు అడిగి వెంటనే దుండిగల్, జీడిమెట్ల పీఎస్‌లకు సమాచారం అందించారు. దీంతో స్కూల్ యాజమాన్యం బాలిక తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు జీడిమెట్ల ట్రాఫిక్ స్టేషన్‌కు వచ్చి తమ కుమార్తెను తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా శనివారం స్కూల్ మధ్యాహ్నం వరకే ఉండడంతో తల్లి లక్ష్మి చిన్నారితో కలిసి రాజీవ్‌గాంధీ నగర్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చింది. బయట ఆడుకుంటూ కారుణ్య జీడిమెట్ల ట్రాఫిక్ స్టేషన్ వద్దకు వచ్చింది. జీడిమెట్ల పోలీసులను పలువురు అభినందించారు.

మరిన్ని జోన్ వార్తలు 18,19 పేజీల్లో

ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్

- భాగ్యనగరానికి దీటుగా గ్రామాల అభివృద్ధి
- ఎంపీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్ : గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించి భాగ్యనగరానికి దీటుగా తయారు చేస్తామని ఎంపీ మల్లారెడ్డి అన్నారు. కొంపల్లి గ్రామంలో రూ. 55 లక్షలతో వేస్తున్న సీసీ, బీటీ రోడ్ల పనులకు స్థానిక ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి శనివారం ఆయన శంకుస్థాపనలు చేశారు. కొంపల్లి బ్యాంక్ కాలనీలో రూ.36 లక్షలతో బీటీ రోడ్డు, బిగ్ బజార్ వెనుక రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, ఓజా చెరువు వద్ద రూ.4 లక్షలతో సీసీ, బీటీ రోడ్డు, కొంపల్లిలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు ఇలా అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామ సర్పంచ్ జెమ్మి నాగమణి దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచి నీటి పైపులైన్లు వేయించి ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సన్న కవిత, టీఆర్ఎస్ నాయకులు జెమ్మి దేవేందర్, సన్న శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ రవి యాదవ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యేల శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ దయానందనగర్‌లో రూ.8.5 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్‌లు శంకుస్థాపన చేశారు. అదే విధంగా జగద్గిరిగుట్టలోని సంజయ్‌పురి కాలనీలో స్థానిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ముఖ ద్వారానికి ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ జగన్‌లు భూమి పూజ చేశారు. బస్తీ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం ఎంపీ నిధులు రూ. 20 లక్షలు, ఎమ్మెల్యే నిధులు రూ. 20 లక్షలు, ఎమ్మెల్సీ నిధులురూ. 20 లక్షలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌గుప్త, నర్సింహులు గౌడ్, రాములుగౌడ్, వెంకటేశ్వర్లు, కమలాకర్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్ ఉన్నారు. అదే విధంగా కొంపల్లి, జగద్గిరిగుట్ట ప్రాంతాల్లో పలువురికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను అందజేశారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

రేపు జాక్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

సూరారం: ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ల వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమ కరపత్రాన్ని శనివారం షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాక్టో నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని కొత్తగా ఏర్పడ్డ టీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆశించామని, కాని ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీపీఎస్ విధానం ద్వారా తాము ఎంతో నష్టపోతున్నామని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. 28న కలెక్టరేట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతామని, ఉపాధ్యాయులు ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కరపత్రాన్ని చూపుతున్న జాక్టో నాయకులు

జోనల్ స్థాయి పోటీల్లో సత్తాచాటిన దూలపల్లి విద్యార్థులు

సుభాష్‌నగర్: మేడ్చల్ జోనల్ స్థాయి పోటీల్లో దూలపల్లి జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవల మేడ్చల్‌లో జరిగిన జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించగా నలుగురు బాలికల ప్రథమ షీల్డ్‌లను కైవసం చేసుకున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతల లక్ష్మి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో గెలుపొంది దూలపల్లి పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయం సాధించిన విద్యార్థులతో సర్పంచ్ లక్ష్మి

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



మదర్ థెరిస్సాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

చింతల్: మదర్ థెరిస్సా 107వ జయంతిని శనివారం గాంధీనగర్‌లో ఘనంగా జరిగాయి. థెరిస్సా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ సంఘం 9వ వార్షికోత్సవం, జయంతి వేడుకలు గాంధీనగర్‌లోని కార్యాలయంలో సంఘం సభ్యులు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అబ్దుల్‌ఖాదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేషంగౌడ్, మంజుల, సువర్ణ, శంకర్, వెంకట్రామ్‌రెడ్డినగర్ ప్రధాన కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

రేపు 'డయల్ యువర్ ఆర్టీసీ అధికారి'

మూసాపేట : కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ ఆర్టీసీ అధికారి కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కోటేశ్వర రావు తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు బస్సు సమస్యలు, సూచనలు,బస్ బే సమస్యలు తెలుపవచ్చని అన్నారు. డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమంలో డిపో మేనేజర్‌తో పాటు డీవీఎం దేవదానం పాల్గొనున్నట్లు తెలిపారు. ఫోన్‌నెంబర్ 9959226148, 9959226151 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

అతలాకుతలం


జగద్గిరిగుట్టలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


బురదమయంగా మారిన కుత్బుల్లాపూర్ వాణీనగర్ రోడ్డు

- కుత్బుల్లాపూర్‌లో భారీ వర్షం
- జలమయమైన మురికివాడలు, కాలనీలు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి అతలాకుతలమైంది. రోడ్లన్నీ ఛిద్రం కాగా నడవడానికి వీలు లేకుండా పోయాయి. అత్యధిక మురికివాడలు ఉన్న ఈ నియోజకవర్గంలో భారీ వర్షంతో జన జీవనం స్తంభించింది. రాత్రంతా జనం జాగారం చేస్తూ ఇళ్లల్లోకి చేరిన వరద నీటిని తోడుతూ బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. శనివారం ఉద యం వర్షం తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్లలో 30 కాలనీలకు పైగా నీట మునిగాయి. ఉప కమిషనర్‌లు సుధాంశ్, విజయ్‌కుమార్‌లు ఆయా ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, మాన్‌సూన్ సిబ్బందితో కలసి పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. సిగ్మా హాస్పటల్ పరిసర ప్రాంతాల్లోని రోడ్లు జలమయం అయ్యాయి.

దెబ్బతిన్న వెంకటేశ్వరనగర్, గాయత్రినగర్‌లు

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్, గాయత్రీనగర్, సాయికాలనీ, గోదావరి హోమ్స్ కాలనీల పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యిలా మారింది. చిన్నపాటి వర్షం పడ్డా, వరద నీరు పొంగి ప్రవహిస్తుంటుంది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఈ ప్రాంత ప్రజలు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. గోదావరి హోమ్స్, ఇటు గాయత్రీనగర్‌లలో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే వివేకానంద్, స్థానిక నేతలు పర్యటించారు.


సుభాష్‌నగర్ డివిజన్‌లో నేలకొరిగిన చెట్టు



మాణ్యినగర్, మార్కెట్ రోడ్డులో అవస్థలు పడుతున్న వాహనదారులు


కాకతీయనగర్‌లో ఇంట్లో నుంచి నీరు పారబోస్తున్న దృశ్యం


మాణిక్యనగర్‌లో ఇళ్లలోకి చేరిన నీరు


ద్విచక్ర వాహనాల చుట్టూ చేరిన చెత్తాచెదారం


గాయత్రీనగర్‌లో పర్యటిస్తున్న అధికారులు


గాజులరామారం జైశంకర్‌నగర్ రోడ్డు దుస్థితి


చింతల్ సాయినగర్‌లో ఇళ్ల ముందు చేరిన మురికి

గృహిణి ఆత్మహత్య


మృతి చెందిన శ్రవంతి

జీడిమెట్ల: మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శేషుబాబు తెలిపిన వివరాలు.. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం గురజాల గ్రామానికి చెందిన గోనుగుంట్ల రామారావు కుమార్తె శ్రవంతి (30)ను అదే గ్రామానికి వెంకట్రావుకు 12 సం.ల క్రితం ఇచ్చి వివాహం చేశారు. వీరికి 10 సం.ల కుమారుడు కూడా ఉన్నాడు. బతుకుతెరువు కోసం షాపూర్‌నగర్‌లోని ఎన్ఎల్‌బీనగర్‌లో అద్దెకు ఉంటున్నారు. భర్త వెంకట్‌రావు ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తుండగా శ్రవంతి ఇంటి వద్దనే ఉంటోంది. రెండు సంవత్సరాలుగా ఈమె మానసిక వ్యధితో బాధపడుతోంది. శుక్రవారం రాత్రి భర్త, కుమారుడు నిద్రించగా పూజగదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అర్ధరాత్రి భర్త వెంకట్రావు లేచి చూడగా ఉరేసుకొని భార్య కనిపించింది. కిందకి దించి చూడగా అప్పటికే మృతి చెందింది. శ్రవంతి తండ్రి రామారావు ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి’లో ఓఎంజీ రోడ్ షో


విద్యార్థుల ప్రాజెక్ట్‌ల గురించి అడిగి తెలుసుకుంటున్న రాజా గయాం

జగద్గిరిగుట్ట: బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఓఆర్ఎల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఓఎంజీ రెండవ రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గయాం మోటార్ వర్క్స్ వ్యవస్థాపకుడు, సీఈవో రాజా గయాం హాజరయ్యారు. వివిధ కళాశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులు తమ ఇన్నోవేటివ్ ఐడియాలను ప్రదర్శించారు. బాచుపల్లిలోని బీవీఆర్ ఐటీ ఇంజనీరింగ్ విద్యార్థుల ఐడియాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాజా గయాం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ‘బెంబడి’ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్: మేడ్చల్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆయనతో కేక్‌లు కట్ చేయించి శాలువలు, పూలబోకెలతో సత్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల్, దుండిగల్ మండల ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీర్‌శెట్టి, ఎల్.ఎస్.నాయుడు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాశ్ ముదిరాజ్, డి.హరి, ఎం.మహేందర్‌రెడ్డి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి



అయోధ్యనగర్‌లో శ్రీకర్‌యూత్ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య



బాచుపల్లిలో సర్పంచ్ ఆగం పాండు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



హరిజన బస్తీలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్న చిన్నారులు

జై జై గణేశా..

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వాడవాడలా నెలకొల్పిన మండపాల్లో కొలువుతీరిన గణనాథులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. శుక్రవారం నియోజకవర్గంలో గణేశ్ చతుర్థిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండపాల వద్దకు ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు హాజరై బొజ్జ గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



ఎస్‌ఆర్‌నాయక్‌నగర్‌లో లంబోదరునికి పూజలు



జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకదంతుడు



సుభాష్‌నగర్‌లో మట్టి వినాయకుడికి పూజలు



పోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు



జయరాంనగర్‌లో పూజల్లో పాల్గొన్న ప్రభాకర్‌గౌడ్, స్థానిక మహిళా సంఘం నేతలు



పూజల్లో పాల్గొన్న టీఆర్‌ఎస్‌కేవీ నేత చింతల నాగరాజు



సుభాష్‌నగర్ విజయ మోడల్ స్కూల్‌లో..



జీడిమెట్ల గ్రామంలో నెలకొల్పిన గణేష్ విగ్రహం



కార్పొరేటర్ పద్మ ప్రతాప్‌గౌడ్ ప్రత్యేక పూజలు

నిమజ్జనానికి ముమ్మర ఏర్పాట్లు

ఓల్డ్ బోయిన్‌పల్లి: హస్మత్‌పేట చెరువు కట్టపై వినాయక నిమజ్జనానికి వివిధ విభాగాల అధికారులు, పోలీసులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా అల్వాల్ పోలీసులు గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా జీహెచ్‌ఎంసీ అధికారులు వీధిదీపాలను, క్రేన్లను ఏర్పాటు చేసి, మండపాల నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ చెరువు గట్టుపై నిమజ్జనానికి ప్రస్తుతం భారీ క్రేన్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో మరో మూడు భారీ క్రేన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే చెరువు పరిసర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా మూడు 500 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను, 125 కేవీ జనరేటర్‌ను బోయిన్‌పల్లి టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ అధికారులు ఏర్పాటు చేశారు.

జలమండలి అధికారులు నిమజ్జనానికి వచ్చే ప్రజలకు వాటర్ ప్యాకెట్ల ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.



హస్మత్‌పేట్ చెరువు కట్టపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

సాక్షి ఉప్పల్

హైదరాబాద్

ఆదివారం | ఆగస్టు | 27 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మల్లాపూర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వెంకటేష్ తెలిపారు. అసవరమైన వారికి పరీక్షల అనంతరం మందులను, అద్దాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మల్లాపూర్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9494987372, 8555974933లలో సంప్రదించవచ్చు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

ఏఎస్‌రావునగర్: ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు ప్రసాద్, సంతోష్‌లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6.30 నుంచి 7.30 వరకు తరగతులు కొనసాగుతాయని వివరించారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు తమ పేర్లు నమోదు కోసం సెల్ నంబర్ : 93910 20301, 83338 18996లలో సంప్రదించవచ్చు.

రేపు 'డయల్ యువర్ డీఎం'

మేడిపల్లి: ఉప్పల్ ఆర్టీసీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న సోమవారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ డిపో మేనేజర్ శ్యామల తెలిపారు. ప్రజలు ఆర్టీసీ అభివృద్ధికి కావాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు 9959226140 నంబర్‌కు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆమె కోరారు.

డెంగీని అరికడదాం



మల్లాపూర్: నీటి నిల్వలు ఉండే డ్రమ్ములు, సిమెంట్ తొట్టిలలో నీరు నిల్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మల్లాపూర్ సూర్యానగర్ కాలనీలో ఎంటమాలజీ అధికారులతో డెంగీపై కాలనీవాసులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంటమాలజీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, కనకయ్య, నర్సింహా, స్థానికులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 18,19,22వ పేజీలో

విఘ్నాలు తొలగించు విఘ్నేషా



మల్లాపూర్ అశోక్‌నగర్‌లో వినాయకుని వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



స్వరూప్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



చిలుకానగర్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గోపు సరస్వతి



హెచ్‌బీకాలనీలో వినాయకుని వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య



రుక్మిణిపురిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న వార్డు సభ్యురాలు సజ్జ రామతులసీ



పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు



మహేష్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న ఉత్సవ సమితి అధ్యక్షులు లితిన్‌కుమార్

ఉప్పల్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయకులు కొలువయ్యారు. మండప నిర్వాహకులు శోభాయమానంగా మండపాలను అలంకరించి స్వామి వారి పూజలను నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పూజించగా మరికొన్ని ప్రాంతాల్లో యథావిధిగా వినాయకులను ప్రతిష్ఠించారు.

-ఉప్పల్ జోన్ బృందం

వారోత్సవాలు


ఉప్పల్: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో సాంస్కృతిక వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ నటి శోభారాణి హాజరయ్యారు. సాంస్కృతిక వారోతక్సవాల్లో భాగంగా విద్యార్థులు తమ ఆట పాటలతో ఆహుతులను అలరించారు. కరెస్పాండెంట్ విన్సెంట్‌రెడ్డి, ప్రిన్సిపల్ జార్జీ జోసెఫ్, యూజీ ప్రాన్సిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వారోత్సవాలను ప్రారంభిస్తున్న నటి శోభారాణి

కాలుష్యం వెదజల్లుతున్న కాప్రా చెరువు

ఏఎస్‌రావునగర్: కాప్రా చెరువును కాలుష్య నీరు వెలువడుతుంది. చెరువు పూర్తిగా కాలుష్య కోరల్లో చిక్కుకుంది అనటానికి అలుగు నుంచి పారుతున్న మురుగునీరే నిదర్శనం. చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు రసాయనాలు, చెత్తా చెదారం వేస్తు నీరును కలుషితం చేస్తున్నారు. చెరువు కలుషితంపై పలు ఫిర్యాదుల వస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదన్న విమర్శలున్నాయి. ఒప్పటికైన అదికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నురుగు కక్కుకుంటు వెలుతున్న మురుగు

హైదరాబాద్ | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

భారీ వర్షం..జనజీవనం అతలాకుతలం

నియోజక వర్గంలో శుక్రవారం రాత్రి ఎడతెరిపి లేకుండా భారీ వర్షానికి జనజీవనం అతలాకుతలమైంది. పలు చోట్ల విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచి పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనేక చోట్ల చెట్లు, కొమ్మలు నేలకొరిగాయి. పలుచోట్లు ట్రాఫిక అంతరాయం కలిగింది. వర్షం నీరు రోడ్ల మీద నిలవటంతో కాలనీల్లో మట్టి రోడ్లు బురదమయంగా తయారయ్యాయి.

-ఉప్పల్ జోన్ బృందం


సాయిరాంనగర్‌లో తెగిపడిన చెట్టు కొమ్మలు


సాధనవిహార్‌లోని అనాథ ఆశ్రమం వద్ద తెగిపడిన విద్యుత్ వైర్


ఉధృతంగా పారుతున్న కాప్రా చెరువు అలుగు


జమ్మిగడ్డ మారుతీనగర్‌లో రోడ్లుపై నిలిచి వర్షం నీరు


చెరువు అలుగును పరిశీలిస్తున్న జెడ్‌సీ గంగాధర్‌రెడ్డి, డీసీ పంకజ, కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఇతర అధికారులు


డీఎల్ఆర్ ఎన్‌క్లేవ్‌లో కుంగిన రోడ్డును పరిశీలిస్తున్న జెడ్‌సీ గంగాధర్‌రెడ్డి, డీసీ పంకజ, కార్పొరేటర్ స్వర్ణరాజ్


భారీ వర్షానికి నాచారం హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు కట్టకు గండి పడి ప్రమాదకరంగా మారిన దృశ్యం


భారీ వర్షానికి నాచారం ఇందిరానగర్ కాలనీలోని అంతర్గత రోడ్లలో నిలిచిన వర్షపు నీరు


నాగోల్ బ్రిడ్జి నుండి ఉప్పల్ వెళ్లే రహదారిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన రోడ్డు, ట్రాఫిక్‌జామ్


ఉప్పల్‌లో జలమయమైన ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అనలారెడ్డి


నాలాలో నీటి ప్రవాహానికి అడ్డుపడిన ప్లాస్టిక్ డబ్బాలను వెలికితీసిన మున్సిపల్ సిబ్బంది


బోడుప్పల్ ద్వారకానగర్ ఫేస్2లో వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు


ద్వారకానగర్ ఫేస్2లో కాలనీలో నిలిచిపోయిన వర్షపు నీరు


నివారణ చర్యలు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

అన్నదానం



నాచారం: గణేష్ నవరాత్రుల సందర్భంగా నాచారం రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్–3 ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌గౌడ్, సీఎస్‌బ్రదర్స్ మల్లేష్, చిల్ల అశోక్‌ముదిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బాలరాజు, కిరణ్, మణికంత, మహేష్ పాల్గొన్నారు.

శంకుస్థాపన

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో రూ.34 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ బొంతు రామ్మోహన్ హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం సూర్యానగర్‌లో రూ.8 లక్షలతో ఏర్పాటుచేసిన జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ తాడూరీ శ్రీనివాస్, ఉప్పల్ నియోజవకర్గ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, డిప్యూటీ


శంకుస్థాపన చేస్తున్న మేయర్, కార్పొరేటర్లు

కమిషనర్ పంకజ, డీఈ, ఈఈ, ఏఈలు, స్థానిక వార్డు కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీల పరిశీలన

ఏఎస్‌రావునగర్: డివిజన్ పరిధిలో జలమయమైన కాలనీలో శనివారం ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పంకజ, డీఈ కెపీ బాలకృష్ణ, ఏఈ సంతోష్‌కుమార్ తదితరులు భావనీనగర్ కాలనీ, సుబ్రమణ్యనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీల పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, మణిపాల్‌రెడ్డి, టింకు, ప్రభాకర్, రాజు, రాజేశ్వర్‌రెడ్డి, గోపి పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన కార్మికులు



మల్లాపూర్: షాహీ ఎక్స్‌పోర్ట్‌లో పనిచేస్తున్న కార్మికులు శనివారం తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డిని కార్మికులు కలిశారు. షాహీ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం వేదిస్తుందని ఫిర్యాదు చేశారు. కనీస వేతనాలు, ప్రభుత్వ సెలవులు, ఈఎస్ఐ, పీఎఫ్‌లను సక్రమంగా ఇవ్వడం లేదని హోం మంత్రితో పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా వర్కర్స్‌పై సూపర్‌వైజర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. త్వరలోనే షాహీ ఎక్స్‌పోర్ట్ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హోం మంత్రి హామి ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ అధ్యక్షుడు బురుగు మారుతీరావు, ప్రధాన కార్యదర్శి కవిత, సునీత, లలిత, అనిత, సుగుణ, గంగా, సరోజ, బాలమణి, మల్లీశ్వరీ, యూనియన్ నాయకులు సూర్యప్రకాష్, రతన్ , ప్రతాప్, శ్రీకాంత్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ఉప్పల్: వినాయకులను కొనుగోలు చేయడానికి స్నేహితులతో కలిసి వెళ్లిన ఓ యువకుడు వినాయక విగ్రహాల విక్రేతల నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్‌తో బలయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాషం జిల్లా గిద్దలూరు ప్రాంతానికి చెందిన బండారి వినోద్‌కుమార్ (27) కారు డ్రైవర్. ఉప్పల్ సర్వే కాలనీలోని సోదరుడు క్రాంతి కుమార్ వద్ద ఉంటున్నాడు. ఈ నెల 24న వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడానికి స్నేహితుడు విజయ్‌కుమార్‌తో కలిసివెళ్లాడు. ఉప్పల్ సరస్వతి కాలనీలో వినాయక విగ్రహాలు కొనుగోలు చేస్తుండగా విక్రేతల షెడ్డులో విద్యుత్ షాక్‌కు గురై బండ మీద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో గాయపడిన వినోద్‌ను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. సోదరుడు ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ఇలా.. నడిచేదెలా..





బోడుప్పల్: బోడుప్పల్ జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి బొల్లిగూడ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలు సాగించాలంటే కష్టంగా ఉంది. పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు.

– వెంకటేశ్వర్‌రెడ్డి, రాజలింగం కాలనీ

(బోడుప్పల్ మున్సిపాలిటీ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)

పబ్లిక్ డిమాండ్

నీరు నిలిచింది..





బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ కాలనీలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లు నీటమునిగాయి. వరదనీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

– సమ్మిరెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కాలనీ అధ్యక్షులు

(బోడుప్పల్ మున్సిపాలిటీ వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు)



బోడుప్పల్ రాఘవేంద్ర కాలనీలో భారీ వర్షం కురిసింది. రాకపోకలు స్తంభించాయి. (బోడుప్పల్ మున్సిపాలిటీ వాట్సప్ గ్రూప్)



ఏకదంతుడి పూజలు ఒకవైపు.. 'ఎకో'దంతుడి విగ్రహాల పంపిణీ మరోవైపు.. నగరంలో ఎటుచూసినా చవితి సందడే కనిపించింది. 'గణపతి బప్పామోరియా' అంటూ నినాదాల హోరే వినిపించింది. భక్తిభావంతో యువత ఉరేగింపుల్లో నర్తించింది. 'బొజ్జగణపయ్యకు జై' కొట్టింది. ఆ చిత్రాల్నే పలువురు సభ్యులు వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



చర్లపల్లిలో మట్టివిగ్రహాల పంపిణీ..
(జౌండ్ల ప్రభాకర్ రెడ్డి, చర్లపల్లి వాట్సప్ గ్రూప్)



చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం ఆవరణలో మట్టి విగ్రహాల పంపిణీ.. (రాఘవరెడ్డి, చర్లపల్లి వాట్సప్ గ్రూప్)



లయన్స్‌క్లబ్ ఆఫ్ తిరుమలనగర్ ఆధ్వర్యంలో..
(మల్లేశ్ గౌడ్, హెచ్‌బీకాలనీ వాట్సప్ గ్రూప్)



చక్రిపురం సైన్ ఫిట్‌నెస్ జిమ్‌లో..
(యాదిరెడ్డి, చర్లపల్లి వాట్సప్ గ్రూప్)



బాలాజీ హిల్స్ కాలనీ ఫేజ్1లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... (బోడుప్పల్ మున్సిపాలిటీ గ్రూప్)



బోడుప్పల్ వివేకానంద్ నగర్ కాలనీలో..



చెంగిచర్ల బృందావన్ కాలనీలో..
(బోడుప్పల్ మున్సిపాలిటీ గ్రూప్)



అశోక్‌నగర్‌లో.. (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



సూర్యచంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



ఓల్డ్ మల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

అనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

పూజకు ముందే నిమజ్జనం అయిన విగ్రహాలు




ఉప్పల్: అరె పండగకు ముందే వినాయకులను నిమజ్జనం చేశారా..ఇది నిమజ్జనం కోసం జీహెచ్‌ఎంసీ తవ్విన నీటి కొలను అనుకుంటున్నారా.. కాదు..కాదు..శుక్రవారం కురిసిన వర్షానికి ఉప్పల్ నుంచి నాగోల్ రోడ్డులో వర్షం ధాటికి నీట మునిగిన వినాయక విగ్రహాలు. ఒక్కసారిగా ఉన్నట్టుండి ఉప్పెనలా కురిసిన వర్షానికి నాగోల్ రహదారి జలమయం కావడంతో రోడ్డు పక్కనే విక్రయానికి ఉంచిన వినాయక విగ్రహాలు నీటిలో మునిగాయి. మరికొన్ని కొట్టుకుపోయాయి. ఆరు నెలల నుంచి అష్టకష్టాలు పడి తయారుచేసిన విగ్రహాలు అమ్మకం చేసే సమయంలో నీటి పాలు కావడం విక్రయదారులకు తీరని నష్టం చేకూర్చింది. కాసేపట్లో పూజలు అందుకోవాల్సిన వినాయక విగ్రహాలు నీట మునిగి నిమజ్జనం అయ్యాయి.

వేసవినాటికి 2 వందల ఏటీడబ్ల్యూ సెంటర్లు: గ్రేటర్ మేయర్

కుషాయిగూడ: గ్రేటర్‌లో వచ్చే వేసవినాటికి 2 వందల ఏటీడబ్ల్యూ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. శనివారం చర్లపల్లి, చక్రిపురం, మీర్‌పేట– హెచ్‌బీకాలనీ డివిజన్లలో ఏర్పాటు చేసిన ఏనీ టైమ్ వాటర్ (ఏటీడబ్ల్యూ) కేంద్రాలను ఆయన ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారుల వెంట వెళ్లే వారి దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. కాప్రా సర్కిల్ డీసీ పంకజ, భేతి సుభాష్‌రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, ప్రవీణ్, శ్రావణ్‌కుమార్‌గౌడ్, కృష్ణవేణి, ప్రభాకర్‌రెడ్డి, అనిల్‌ముదిరాజ్, కనకరాజుగౌడ్, దుర్గ, శ్రీదేవి పాల్గొన్నారు.



చర్లపల్లిలో ఏటీడబ్ల్యూ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గ్రేటర్ మేయర్, ఎంబీసీ చైర్మన్, కార్పొరేటర్

ఘట్‌కేసర్, మేడిపల్లి స్కూల్స్ అధ్యక్షుడిగా అనంత్‌రెడ్డి

బోడుప్పల్: ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శనివారం రవీందర్‌రావు అధ్యక్షతన బోడుప్పల్‌లో జరిగింది.ఈ సందర్భంగా కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ అనంత్‌రెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కరస్పాండెంట్స్ భాస్కర్‌రెడ్డి, పీఎల్‌ఎన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, గంగరాజు, రాంచంద్రారెడ్డి, నాగరాజు, సాయిబాబ, అంజన్‌రెడ్డి, దేవదానం, జయపాల్‌రెడ్డి, అరవింద్‌లు అనంత్‌రెడ్డికి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్

పరిశీలన

నాచారం: శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నాచారం హెచ్‌ఎంటీనగర్ చెరువు కట్టకు గండి పడటంతో ప్రమాదకరంగా మారింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, అధికారులు కాప్రా సర్కిల్ ఈఈ కోటేశ్వర్‌రావు, డీఈ మాతృనాయక్, ఏఈ అభిషేక్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లలో అంతర్గత రోడ్లలో ఉన్న వర్షపు నీటిని తొలగించడానికి మోటర్ల సహాయంతో నీటిని తొలగించారు. చెరువు కట్టకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తామని తెలిపారు.



చెరువు కట్టను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

సామూహిక నిరాహార దీక్షలు

బోడుప్పల్: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం చెంగిచర్ల డిపో వద్ద కార్మికులు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా టీఎస్‌ఆర్‌టీసీ ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మికులకు పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ కార్మికుల తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యం కల్పించాలని, రూట్ సర్వే నిర్వహించి రన్నింగ్ టైం నిర్ణయించాలని కోరారు. కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ యాకుబ్‌రాజ్, ప్రచార కార్యదర్శి నవీన్‌కుమార్, డివిజన్ ప్రచార కార్యదర్శి నరేష్‌గౌడ్, డిపో సెక్రటరీ శ్రీనివాస్‌యాదవ్, అధ్యక్షుడు రాజిరెడ్డి, సలహాదారులు ప్రభాకర్, శ్రీనివాసులు, భిక్షపతి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి మృతి

బోడుప్పల్: ప్రేమ విఫలమైందని మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన శనివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫీర్జాదిగూడ మానసనగర్‌కు చెందిన పులి శ్రీధర్ (19) స్థానికంగా ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో స్థానికంగా ఉండే ఓ యువతిని ప్రేమించాడు. ఆమె తిరస్కరించడంతో మనస్తాపం చెందిన శ్రీధర్ ఈనెల 19న పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ఉన్న కాకతీయ హాస్పిటల్‌లో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నియామకం



ఏఎస్‌రావునగర్: బీసీ సబ్ ప్లాన్ సాధన సమాఖ్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్కయ్య నియమితులయ్యారు. శనివారం కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో బీసీ సబ్ ప్లాన్ సాధన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమావేశం జరిగింది. సమావేశానికి సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాండురంగాచారి, నాయకులు బాలమల్లేష్, వీఎస్‌బోస్, జిల్లా నాయకులు ఐలయ్య దామోదర్‌రెడ్డి, సీహెచ్. దశరథ హాజరయ్యారు. అనంతరం మల్కయ్యను జిల్లా ప్రధాన కార్యదరిశగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.

మహిళల పట్ల గౌరవం పెరగాలి



మాట్లాడుతున్న షేక్ మధార్

కుషాయిగూడ: ప్రస్తుత సమాజంలో మహిళలకు తగిన గౌరవం దక్కడం లేదని, మహిళల పట్ల గౌరవం పెరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెంది సమానత్వం సాధ్యమవుతుందని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, మేజిస్ట్రేట్ షేక్ మధార్ అభిప్రాయపడ్డారు. శనివారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో అంకురం ఆధ్వర్యంలో జరిగిన మహిళ సమానత్వ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. . కుటుంబ కలహాలు, వరకట్న వేధింపులు వంటి పలు సమస్యలతో సతమతమవుతున్న వారికి కౌన్సెలింగ్ చేస్తు మనోధైర్యాన్ని నింపుతున్న అంకురం సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఎస్సై అశోక్‌కుమార్, సీడబ్ల్యూసీ హైదరాబాద్ చైర్‌పర్సన్ శ్యామలదేవి పాల్గొన్నారు.